# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 155, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 24 - ఆగష్టు - 2025


## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు... జైశంకర్ కీలక వ్యాఖ్యలు

భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వాదనల ఖండన




- ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన విదేశాంగ మంత్రి జైశంకర్
- 50 ఏళ్లుగా ఇదే భారత విధానమని స్పష్టీకరణ
- దేశ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది

## వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!...

# కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

పెళ్లి పత్రికల పేరుతో వాట్సాప్‌లో కొత్త తరహా సైబర్ మోసాలు




మహారాష్ట్రలో ప్రభుత్వ ఉద్యోగి ఖాతా నుంచి రూ.1.90 లక్షలు చోరీ

ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేయించడమే నేరగాళ్ల లక్ష్యం

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

# ప్రధాని మోదీ భారీ టార్గెట్

రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు




ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన

గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

## కిషన్ రెడ్డి డిమాండ్

కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ

రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని మిగతా..2లో

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..

### ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

కర్ణాటక, మహారాష్ట్రలలో భారీ వర్షాలతో కృష్ణానదికి పోటెత్తిన వరద




జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టే వదులుతున్న అధికారులు

ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వెళుతున్న 3 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు

# బాబు సర్కార్ అప్పులు..

# కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

## ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్ జగన్ ఆందోళన

ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి



తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళ వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోవడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మిగతా..2లో

### Compounded Annual Growth Rate over a 2 yr period

| Particulars | First four months of FY 2023-24 | First four months of FY 2025-26 | Compounded Annual Growth Rate (over two year period) |
|---|---|---|---|
| State Goods & Services Tax | 10,131.50 | 10,769.55 | 3.10% |
| Stamps & Registration | 3,218.19 | 3,587.56 | 5.58% |
| Land Revenue | 6.02 | 2.44 | -36.34% |
| Sales Tax | 6,333.03 | 5,875.10 | -3.68% |
| State Excise Duty | 4,918.96 | 5,681.62 | 7.47% |
| Other Taxes | 1,745.16 | 1,791.56 | 1.32% |
| State's own tax revenues | 26,352.86 | 27,707.83 | 2.54% |
| States Non-tax revenues | 1,794.82 | 1,803.20 | 0.23% |
| States own revenues | 28,147.68 | 29,511.03 | 2.39% |
| | | | |
| Funds from Central Government | 30,306.29 | 19,541.95 | -19.70% |
| Tax devolutions | 12,526.31 | 17,343.17 | 17.67% |
| Grants in aid from CG | 17,779.98 | 2,198.78 | -64.83% |
| | | | |
| Revenue Receipts | 58,453.97 | 49,052.98 | -8.39% |
| | | | |
| Capital Expenditure | 14,844.99 | 8,579.86 | -23.98% |

Source – CAG

For any healthy economy demonstrating a double digit growth rate, the compounded annual growth rate of tax revenues of the Government would be more than 10%. For instance, the gross tax revenues of the Central Government grew at a CAGR of around 17.67%, as evident from the growth of tax devolutions to the States from Central Government.

However, with respect to the AP State Government the performance is quite discouraging, SGST revenues and Sales tax revenues that reflect consumption in the State grew at a CAGR of 3.10% and -3.68% respectively.

State excise duty also grew at a CAGR of only 7.47% even after significant policy changes were initiated by the new Government, such as privatizing retail operations of liquor, increasing number of shops, lifting time barriers, encouraging illegal belt shops and reintroducing illegal permit rooms. Despite all these policy changes, the CAGR is only 7.47%. This very unambiguously indicates the leakages in the system.

State's own tax revenues grew at a CAGR of only 2.54% and aggregate of tax revenues and non-tax revenues grew at a CAGR of only 2.39%.

Above all, the capital expenditure also incurred by the State Government declined significantly with a compounded annual growth rate of -24%. This can have a vast impact on the future of the State. With such contraction of capital expenditure on crucial sectors, asset generation will not take place for the State.

### Revenues growth during the first 4 months of FY 2025-26

| Particulars | First four months of FY 2024-25 | First four months of FY 2025-26 | Growth |
|---|---|---|---|
| Goods & Services Tax | 10,868.09 | 10,769.55 | -0.91% |
| Stamps & Registration | 2,559.17 | 3,587.56 | 40.18% |
| Land Revenue | 133.80 | 2.44 | -98.18% |
| Sales Tax | 5,829.75 | 5,875.10 | 0.78% |
| State Excise Duty | 5,035.03 | 5,681.62 | 12.84% |
| Other Taxes | 1,695.24 | 1,791.56 | 5.68% |
| State's own tax revenues | 26,121.08 | 27,707.83 | 6.07% |
| States Non-tax revenues | 1,613.79 | 1,803.20 | 11.74% |
| States own revenues | 27,734.87 | 29,511.03 | 6.40% |
| | | | |
| Funds from Central Government | 17,087.04 | 19,541.95 | 14.37% |
| Tax devolutions | 14,837.52 | 17,343.17 | 16.89% |
| Grants in aid from CG | 2,249.52 | 2,198.78 | -2.26% |
| | | | |
| Revenue Receipts | 44,821.91 | 49,052.98 | 9.44% |
| | | | |
| Debt | 43,052.18 | 49,198.29 | 14.28% |
| | | | |
| Total Receipts | 87,879.88 | 98,281.42 | 11.84% |

Source – CAG

The CAG uploaded the monthly key indicators for this financial year up to 2025.

Following the lower revenue receipts of FY 2024-25, one would have anticipated a significant rebound in revenue growth for FY 2025-26. However, preliminary data from the first 4 months of this fiscal year appears to show a slower-than-expected rate of growth. This quite certainly raises concerns about a lingering economic slowdown and rampant corruption very adversely affecting the State exchequer.

Goods and Service Tax and Sales Tax reflect consumption and the aggregate of the GST revenues and Sales Tax revenues were lower during the first four months of this Financial year when compared with the corresponding period last year, the performance during which was already subdued.

Receipts on account of stamps and registration have demonstrated a growth of 40.18%. However, this is owing to the fact that during the first four months of the previous financial year i.e. FY 2024-25, registration of property sales was very low owing to general elections to AP Legislative Assembly and Parliament. Therefore, there is no reason to cheer on this front.

With respect to excise revenues, the TDP alliance Government, privatized retail operations of liquor, increased number of shops, encouraged illegal belt shops and reintroduced illegal permit rooms. All these have resulted only in a slightly higher growth that what could have normally been achieved.

### Borrowings

Debt and Other Liabilities of the State Government (Rs Crs)

| Particulars | As on State Bifurcation Date | As of 31st March, 2019 | As of 31st March, 2024 |
|---|---|---|---|
| Public Debt and Public Account (Direct Government Debt) | 1,18,051 | 2,57,510 | 4,91,734 |
| CAGR of Direct Government debt | | 17.51% | 13.81% |
| Government guaranteed debt of public sector corporations (Contingent Liability) | 14,028 | 55,508 | 1,54,797 |
| CAGR of Government Guaranteed debt | | 32.92% | 22.77% |
| Total State Government debt and State Government guaranteed debt | 1,32,079 | 3,13,018 | 6,46,531 |
| CAGR of Direct Debt & Other Contingent Liabilities | | 19.54% | 15.61% |
| Non-guaranteed liability of State PSU (Power sector) | 8,638 | 77,229 | 75,386 |
| CAGR of Non-Guaranteed liabilities of State PSUs | | 54.98% | -0.48% |
| Grand Total of liabilities including guaranteed and non-guaranteed liabilities | 1,40,717 | 3,90,247 | 7,21,918 |
| Liabilities increase during periods of different regimes | | 2,49,350 | 3,32,671 |
| CAGR of Govt. debt and guaranteed and non-guaranteed liabilities of PSUs | | 22.63% | 13.57% |

Source – CAG, annual reports of PSUs, State Government Budget documents

| Particulars of liabilities contracted by the present Government | Amount (Cr.) |
|---|---|
| Borrowing during FY 2024-25 on Government account (provisional) | 81,597 |
| Fiscal Deficit for April to July 2025 | 48,354 |
| SDL issuances during August 2025 to date | 5,000 |
| Off-budget borrowings through APPFC | 710 |
| Off-budget borrowings through AP Markfed | 7,700 |
| Off-budget borrowings through Civil Supplies Corp | 2,000 |
| Off-budget borrowings through APMDC Bonds | 9,000 |
| State guaranteed borrowings by APADCL | 1,000 |
| Borrowings secured for Amaravati | 31,000 |
| Total borrowings availed and secured by AP Govt. | 1,86,361 |

Note - During the period of the YSRCP Government, even if all forms of liabilities are taken into consideration, the increase is to be tune of Rs. 3,32,671 crores. As against that, the liabilities contracted to date by the TDP alliance Government is Rs. 1,86,361 crores (56 % of all borrowings made during the 5 – yr YSRCP Government)

### FY 2024-25 Fiscal performance

| Particulars | Receipts and Expenditure for FY 25 | Receipts and Expenditure for FY 24 | Growth during FY 25 |
|---|---|---|---|
| Goods & Services Tax | 32,643 | 31,130 | 4.86% |
| Stamps & Registration | 8,837 | 9,542 | -7.39% |
| Land Revenue | 196 | 52 | 274.25% |
| Sales Tax | 17,423 | 18,475 | -5.70% |
| State Excise Duty | 19,882 | 15,998 | 24.28% |
| Other Taxes | 10,455 | 10,725 | -2.52% |
| State's own tax revenues | 89,435 | 85,922 | 4.09% |
| State's Non-tax revenues | 6,792 | 7,432 | -8.61% |
| State's own revenues | 96,227 | 93,354 | 3.08% |
| Share in Central Taxes | 52,080 | 45,711 | 13.93% |
| Grants in aid from Centre | 20,136 | 34,702 | -41.97% |
| Funds from Centre | 72,216 | 80,413 | -10.19% |
| Revenue Receipts | 1,68,443 | 1,73,767 | -3.06% |
| Debt | 81,597 | 62,720 | 30.10% |
| | | | |
| Total Receipts | 2,50,061 | 2,36,511 | 5.73% |
| | | | |
| Revenue Expenditure | 2,25,899 | 2,12,450 | 6.33% |
| Capital Expenditure | 19,177 | 23,330 | -17.80% |
| Loans and advances given | 4,985 | 731 | 582.35% |
| Total Expenditure | 2,50,061 | 2,36,511 | 5.73% |
| Revenue Deficit | 57,456 | 38,683 | 48.53% |

Source - CAG

For the previous financial year, from the provisional accounts for FY 2024-25 released by CAG, distressing facts had come to light with the State's own revenues registering a year on year growth of only 3.08%, when the Central Government aggregate of Gross tax revenues and Non-tax revenues registered a year-on-year growth of 12.04% during 2024-25.

It is also pertinent to mention that during 2024-25, the revenue receipts on account of license fee from privatization of liquor shops under new liquor policy is around 1,800 crores. This is neither a recurring item nor does it reflect consumption, therefore, if this amount is removed while making a comparison between the two years, then the year-on-year growth of State's own revenues during FY 2024-25 turns out to be only 1.15%.

| Particulars | Amount (Cr.) |
|---|---|
| Aggregate of Gross tax revenues and Non-tax revenues of Central Government during 2023-24 | 38,67,304 |
| Aggregate of Gross tax revenues and Non-tax revenues of Central Government during 2024-25 | 43,32,769 |
| Growth | 12.04% |

Source – Union Government Accounts




## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

పొన్నం ప్రభాకర్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన



# హైదరాబాద్ వచ్చేయండి..

- ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం
- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్
- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం మిగతా..2లో

## "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని

# భూస్థాపితం చేయాలి

### పెద్దాపురం సభలో చంద్రబాబు ఫైర్

పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన

వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు

ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు




అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారాలు, రౌడీయిజం, తప్పుడు విధానాలనే సిద్ధాంతాలుగా చేసుకుని పనిచేస్తోందని, వారిది విషపూరిత రాజకీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో వైసీపీ అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను పది కీలక సంఘటనలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా వైసీపీ తీరు మారలేదని, 'అరుంధతి' సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ' అంటూ మళ్లీ ప్రజలను పీడించేందుకు ప్రయత్నిస్తోందని, అలాంటి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత 10 ఏళ్లలో జరిగిన ఓ 10 ఘటనలు మీకు చెబుతాను. వాటి ద్వారా మన రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోండి.

1. వివేకా హత్య కేసు: బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ.. అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ది పొందారా లేదా? 2. కోడి కత్తి డ్రామా: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఎలా ఆడారో....అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరు గుర్తుతెచ్చుకోవాలి. దీన్ని మిస్టరీగా మార్చారు.

3. గులకరాయి దాడి: సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

4. డయాఫ్రమ్ వాల్: అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై...ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

5. పింఛన్ల నిలిపివేత: 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటి కెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.

6. సింగయ్య మృతి: పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారంటే ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి. మిగతా..2లో

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా..

## నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్




బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ

## ఈ ప్రపంచంలో

# ఏదీ వృథా కాదు

ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం

అక్టోబర్ 2 నాటికి మున్సిపాలిటీలలో చెత్త పూర్తి తొలగింపునకు హామీ

గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, తొలగింపును గాలికొదిలేసిందని విమర్శ

పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన

సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపామని వెల్లడి

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం




అమరావతి: రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మిగతా..2లో




## మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

- ఈ నెల 29 నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- జపాన్, చైనా దేశాల్లో నాలుగు రోజుల పాటు పర్యటన
- ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చైనాకు వెళ్లనున్న మోదీ
- జపాన్ కొత్త ప్రధాని ఇషిబాతో తొలి సమావేశం

# మోదీ చైనా, జపాన్ పర్యటనల షెడ్యూల్ ఖరారు...

ఢిల్లీ: ఏడేళ్ల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. అమెరికాతో భారత్ కు గ్యాప్ పెరిగిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెలాఖరులో జపాన్, చైనా దేశాల్లో ఆయన నాలుగు రోజుల పాటు అధికారికంగా పర్యటించనుండగా, ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతుంది. షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో మోదీ చైనాలో పర్యటిస్తారు. అక్కడ తియాన్జిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఏడేళ్ల క్రితం 2018లో కింగ్‌డావోలో జరిగిన ఎస్‌సీఓ సదస్సు కోసం మోదీ చివరిసారిగా చైనా వెళ్లారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకునే ప్రయత్నాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పర్యటనకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ వంటి కీలక నేతలు కూడా పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జపాన్ వెళ్తారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. ఇది ప్రధాని మోదీకి 8వ జపాన్ పర్యటన కాగా, ఆ దేశ నూతన ప్రధాని ఇషిబాతో జరుగనున్న తొలి శిఖరాగ్ర సమావేశం కావడం విశేషం. ఈ 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల అధినేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి కీలక రంగాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత పటిష్టం కానున్నాయి.

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?: సిద్ధరామయ్య

కర్ణాటక: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దుర్ఘటనపై ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు ఆ ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో బీఎంసీ బ్రిడ్జి కుప్పకూలి గుజరాత్ మోర్బీ బ్రిడ్జి ప్రమాదం జరిగి అప్పుడు ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో సాక్షాత్తు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాలు చేసుకోకుండా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు.. ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి లక్షల క్యూసెక్కుల నీరు

అమరావతి: ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. నదికి వరద పోటెత్తడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 37 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులోకి 3,77,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, అధికారులు దాదాపు అంతే స్థాయిలో అంటే 3,69,874 క్యూసెక్కుల నీటిని 37 గేట్లు, విద్యుత్ కేంద్రం నుంచి కాలువల ద్వారా కిందకు వదులుతున్నారు. ఈ సీజన్‌లో జూరాల గేట్లు ఎత్తడం ఇది పదోసారికి పైగా కావడం గమనార్హం. జూరాల నుంచి విడుదలైన వరద నీరు శ్రీశైలం జలాశయానికి పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు కూడా 8 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణానది వరదకు తోడు తుంగభద్ర, ఈ జలదృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు శ్రీశైలానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్, పులిచింతల మీదుగా ప్రకాశం బ్యారేజ్ వరకు కృష్ణా నదిపై ఉన్న అన్ని ప్రధాన ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు. వరద ఉధృతిని నియంత్రించేందుకు ఎక్కడికక్కడ నీటిని దిగువకు వదులుతున్నారు. ఫలితంగా, ప్రకాశం బ్యారేజ్ నుంచి సుమారు 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు నేరుగా సముద్రంలో కలిసిపోతోంది.

# "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలి

7. వీడియో మార్ఫింగ్: జనం తనకోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి బిల్డప్ చేసి చూపించారు.

8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ: రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ...అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై విషం చిమ్మలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు...విష ప్రచారంలో వైసీపీ మునిగిపోయింది. రాజకీయంగానూ పూర్తిగా మునిగిపోతుంది.

9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు: తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు. 10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు: ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు,పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే...4 లక్షల పింఛన్లు తీసేశారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అలాంటి వారి పింఛన్లు తొలగిస్తాం. ఇదీ... వైసీపీ నీచ రాజకీయం.....ఐదేళ్ల పాలన ముగిసినా మారలేదు. వాళ్లు 11 సీట్లకే పరిమితం అయి ఏంటో...వాళ్ల పోకడలు, విషపు ఆలోచనలు ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి... 2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. మీరంతా పాతాళానికి తొక్కేసినా అరుంధతి సినిమాలో బూతం "నిన్ను వదల బొమ్మాళీ వదల" అంటూ వెనుక పడినట్లు మళ్లీ బయటకు వస్తున్నారు. పూర్తిగా భూ స్థాపితం చేయాల్సిందే... అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ మరో దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. "వారి హయాంలో వేలమంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వాటిని మాత్రమే తొలగిస్తాం. అర్హులైన ఒక్కరి పింఛను కూడా తీసేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్టు పెట్టడం, దాన్ని తమ అనుకూల మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయమని చంద్రబాబు విమర్శించారు. తమది అభివృద్ధి, సంక్షేమం, విజన్‌తో కూడిన రాజకీయమైతే, వైసీపీది అనర్థం, సంక్షోభం, క్రిమినల్ రాజకీయమని అభివర్ణించారు. ఇలాంటి పార్టీ రాష్ట్రానికి అవసరం లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు.. బీఆర్ఎస్‌కు ప్లస్?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

మొదటి పేజి తరువాయి

ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. "ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. "అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. "ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష" అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08% మాత్రమే పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04% పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02% ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08% దగ్గరే ఎందుకు ఆగిపోయింది?, గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంది.

బాబు సర్కార్ అప్పులు.. కాగ్ నివేదికపై వైఎస్ జగన్ రియాక్షన్

ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39% మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు మాత్రమే. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు అప్పు చేసింది. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56% చేశారు. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం: షర్మిల

అమరావతి: రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని అన్నారు. బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని విమర్శించారు. జవహర్ నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు.

## అధికారిక లాంఛనాలతో సురవరం అంతిమయాత్ర... రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్రను అధికార లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం నిన్న రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. నేడు ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి నుంచి సురవరం భౌతికకాయాన్ని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌కు తరలిస్తారు. అక్కడ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూం భవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమయాత్ర కొనసాగుతుంది. ఊరేగింపు ప్రారంభానికి ముందు ప్రభుత్వ లాంఛనాలతో పోలీసులు ఆయన పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం సురవరం పార్థివ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు పలు పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉంది.

## పాక్‌తో వ్యవహారాల్లో మూడో వ్యక్తి జోక్యం అంగీకరించబోం

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజుల పాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని తేల్చిచెప్పారు. "పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970ల నుంచి, అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది" అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జైశంకర్, దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. "రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది" అని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు, ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. "రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వరని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం" అని జైశంకర్ గట్టిగా చెప్పారు.

## వాట్సాప్‌లో పెళ్లి పిలుపు.. క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ!...

# కొత్త స్కామ్‌తో జాగ్రత్త!

ఢిల్లీ: టెక్నాలజీ పెరిగేకొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పంథాల్లో రెచ్చిపోతున్నారు. వివాహ శుభలేఖ పంపినట్లు నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఓ కొత్త తరహా మోసం ఇప్పుడు కలకలం రేపుతోంది. మహారాష్ట్రలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి మోసంలో చిక్కుకొని ఏకంగా రూ.1.90 లక్షలు పోగొట్టుకున్నారు. ఈ ఘటన సైబర్ మోసాల తీవ్రతకు అద్దం పడుతోంది. మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి వాట్సాప్‌లో గుర్తుతెలియని నంబర్ నుంచి ఓ సందేశం వచ్చింది. "ఆగస్టు 30న మా వివాహం, తప్పకుండా రండి. ఆనందం అనే గేట్లు తెరిచే తాళం ప్రేమే" అంటూ ఆకర్షణీయమైన మాటలతో పాటు ఓ ఫైల్‌ను జతచేశారు. దాన్ని పెళ్లి పత్రిక అనుకుని భావించిన బాధితుడు ఏమాత్రం ఆలోచించకుండా క్లిక్ చేశాడు. అది ప్రమాదకరమైన ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైల్ కావడంతో, అది ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయింది. వెంటనే సైబర్ నేరగాళ్లు ఆయన ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఫోన్‌లోని గ్యాలరీ, కాంటాక్టులు, బ్యాంకు యాప్‌ల వివరాలను సేకరించి, క్షణాల్లో ఆయన బ్యాంకు ఖాతా నుంచి రూ.1.90 లక్షలను వేరే ఖాతాకు బదిలీ చేసేశారు. డబ్బులు పోయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే హింగోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. గత ఏడాది నుంచి ఇలాంటి 'వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్‌లు' ఎక్కువయ్యాయని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నేరగాళ్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. పీడీఎఫ్ ఫైల్స్ మాదిరిగా కనిపించేలా ఏపీకే ఫైల్స్‌ను పంపి, వాటిని డౌన్‌లోడ్ చేయగానే ఫోన్‌ను హ్యాక్ చేస్తున్నారు. తద్వారా డబ్బులు దొంగిలించడం లేదా వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే ప్రమాదం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫైల్స్‌ను, ముఖ్యంగా '.apk' ఎక్స్‌టెన్షన్‌తో ఉన్నవాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదు. లి సందేశం తెలిసిన వారి నుంచి వచ్చినా, ఫైల్ డౌన్‌లోడ్ చేసే ముందు వారికి ఫోన్ చేసి నిర్ధారించుకోవడం సురక్షితం. ఏదైనా ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఫోన్‌లో "ప్రమాదకరమైన ఫైల్" అని హెచ్చరిక వస్తే, వెంటనే ఆ ప్రక్రియను ఆపేయాలి. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

# ప్రధాని మోదీ భారీ టార్గెట్

ఢిల్లీ: భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం'' అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో

# అధికార పార్టీకి అవకాశమివ్వాలి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

# హైదరాబాద్ వచ్చేయండి..

## ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

# ఘనంగా శ్రీకృష్ణుని శోభాయాత్ర



నంద్యాల ప్రతినిధి - సుధాకర్(శుభోదయం న్యూస్): ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకను అలంకరించారు. ఈ కార్యక్రమంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని భక్తుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడి జీవితం సత్యం, ధర్మం, న్యాయం, భక్తి మార్గాలకు ప్రతీక. నేటి తరాలకు ఆయన బోధనలు స్ఫూర్తిదాయకం కావాలి" అని సుజాతమ్మ అన్నారు. శోభాయాత్రలో స్థానిక మహిళలు, యువతులు ఆనందోత్సాహాలతో కోలాటం ఆడి వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, శ్రీకృష్ణ భజనలతో గాలిని గోపాలుని జయజయధ్వనులతో మార్మోగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సాంస్కృతిక బృందాలు భక్తి గీతాలు ఆలపించగా, పిల్లలు శ్రీకృష్ణుడి వేషధారణలో కనిపించి భక్తుల్ని ఆకట్టుకున్నారు.

# ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో పరిశుభ్రతను పాటించాలి - దాసరిపల్లి జయచంద్రరెడ్డి





కొత్తకోట టౌన్, (శుభోదయం న్యూస్): శనివారం కొత్తకోట టౌన్ నగర పంచాయతి కార్యాలయం నుండి జ్యోతి చౌక్ వరకు జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి గారు పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలిసి కాలువలను శుభ్రం చేశారు. ర్యాలీ అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. జయచంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉందని ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన తరం, మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమీషనర్, మండల అధికారి ఎంపీడీఓ, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని పోతురాజు గడ్డ వద్ద నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా వ్యాధులు ప్రాబలకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎంసిచైర్మన్ చేకూరి సుబ్బారావు ఎంపీడీఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్య సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఆర్ లో ఏఐ -సైబర్ సెక్యూరిటీ పై ప్రత్యేక సదస్సు






(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 22, 23 తేదీల్లో "ఆధునిక రక్షణ సాంకేతికాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు ఇండస్ట్రీ రెడినెస్" అంశాలపై రెండు రోజుల నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. ఈ సదస్సులకు సీనియర్ నావల్ వెటరన్ మరియు చీఫ్ స్ట్రాటజిక్ డిఫెన్స్ అడ్వైజర్ కమాండర్ వై.వి.వి. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. మొదటి రోజు ఆయన రక్షణ సాంకేతికాలు మరియు దేశ నిర్మాణంలో ఇంజనీరింగ్ పాత్రపై విద్యార్థులను ప్రేరేపించారు. రెండవ రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీపై ఉపన్యాసాలతో పాటు, అధ్యాపకులకు ఇండస్ట్రీ 4.0 పై సూచనలు అందించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ప్రశ్నలతో కూడిన చర్చలతో చురుకుగా సాగింది. రక్షణ సాంకేతికాలను విద్యతో అనుసంధానించి వివరించిన కమాండర్ ప్రసాద్ ఆలోచనలు అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచాయి. పైకార్యక్రమంలో డైరెక్టర్ డా. కె. రాజా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి.వి.ఎన్. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణా రెడ్డి , అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కమాండర్ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సాయి సరిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



బద్వేల్ నియోజకవర్గం - రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చెట్టు పెంచడం వల్ల ఉపయోగాలు,మరియు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలు, మన పరిసర ప్రాంతాలు ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి అపరిశుభ్రంగా ఉన్నచో ఎటువంటి నష్టం వాటిల్లుతుంది ఇంకా కొన్ని అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా శ్రీ సాయి సరిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ చాలా పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి విద్యా బోధన చేస్తున్నారని పాఠశాల యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తోట రాము , స్కూల్ ప్రిన్సిపాల్ తోట సరిత , కరిష్మా, సుప్రజ, ఆరిఫా, సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డికి జోహార్లు అర్పించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పార్టీలకు తీరని లోటు అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలు కలిగిన అఖిలభారత విద్యార్థి సమైక్య నుంచి ఆయన ప్రస్థానం మొదలైంది కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో క్రమక్రమంగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదగడం జరిగింది . రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా నల్గొండ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు. 2000 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ చార్జీల ఆందోళన లో కీలక పాత్ర పోషించారు.. అలాగే అనేక ఉద్యమాలకు ప్రముఖ పాత్ర పోషించారు. నిడారంబురుడు నిస్వార్థ ప్రజా సేవకుడు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండే సిపిఐ పార్టీ జాతీయ నాయకుడిని కోల్పోవడం జరిగిందని. ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ఆయన చేసిన సేవలు మరచిపోలేనివని సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న ప్రస్తుతం నాగూర్ కర్నూలు జిల్లా లోని కొండ్రావుపల్లిలో సురవరం వెంకట్రాంరెడ్డి ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు అయితే ఆయన సొంత ఊరు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని కంచుపాడు ప్రాథమిక విద్య అనంతరం కర్నూలు లోని ఉస్మానియా కళాశాలలో బి.ఎ .చదివారు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో. లా కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేసి విద్యార్థి దశ నుంచే వామపక్షాల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ పాల్గొనేవారు ఆయన ఏ పదవిలో ఉన్నను తనదైన ఒక ప్రత్యేక ముద్ర వేశారని ఆయన మరణం రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని ఇటువంటివారు అరదుగా జన్మిస్తారని. ఆయనకు భగవంతుడు ఆత్మ శాంతి కలిగించాలని .వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని నాగార్జున రెడ్డి అన్నారు.



# కడప జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): అందులో భాగంగా తమ ఇళ్ళ,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మరియు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించడం..నగరాలు నివారణాత్మక పరిశుభ్రతపై దృష్టి సారించాలి. కాలువల శుభ్రత, గుంతల మరమ్మత్తు ప్రజా ప్రదేశాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అనే థీమ్ తో ఈ రోజు ఉదయం 9:00 గం.లకు కోటవీధిలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. గౌరవ బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గారి ఆధ్వర్యంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి గారి సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమానికి మునిసిపల్, రెవిన్యూ,పోలీస్, ఆర్ అండ్ బి ,మెడికల్ హెల్త్ ,ఇరిగేషన్, ఐసిడిఎస్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు,తదితర అన్నీ డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు, మెప్మా సిబ్బంది మీడియా మిత్రులు మొదలగు డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు.

# స్త్రీ శక్తి పథకం విజయవంతం చేసేందుకు ఎన్డీఏ కూటమి కసరత్తు

## బహిరంగ సభ ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయంన్యూస్ ): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్డీఏ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో రాబోయే స్త్రీ శక్తి పథకం బహిరంగ సభ విజయవంతం అయ్యేలా విస్తృతమైన ఏర్పాట్లపై చర్చ జరిగింది. ఎన్డీఏ కూటమి తరపున సమావేశానికి హాజరైన నాయకులు, ఏడు మండలాల అధికారులతో కలిసి వేదిక నిర్మాణం, రవాణా సౌకర్యాలు, ప్రజలకు తాగునీరు, పార్కింగ్, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. అనివార్య కారణాల వల్ల ప్రత్యక్షంగా సమావేశానికి హాజరుకాలేకపోయినా, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఫోన్ ద్వారా నేరుగా సమన్వయం చేస్తూ, సభ విజయవంతం అయ్యేలా అధికారులు, కూటమి నాయకులు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, కరాటం ఉమా మహేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, మొగపర్తి సోంబాబు, కొండేపాటి రామకృష్ణ, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి,టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్ని మండలాల ఎన్డీఏ కూటమి అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా హాజరై తమ సూచనలు తెలియజేశారు. సమావేశం విజయవంతంగా ముగియగా, బహిరంగ సభను ప్రజలంతా చరిత్రాత్మకంగా గుర్తుంచుకునే విధంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# వర్షాకాల పరిశుభ్రతతో జ్వరాలను జయిద్దాం

## ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా స్థానిక చింతలపూడి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో మురుగునీటినిదూరం చేసి, పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమల నుండి వచ్చే జ్వరాలను జయించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సమన్వయకర్త జి జీవన మౌనిక బయట ఆహార పదార్థాలు, కలుషిత నీరు తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, అందుకే కాచిన మంచినీటిని తాగటం ద్వారా వర్షాకాలంలో వచ్చే వ్యాధులను ఎదుర్కోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేసి కళాశాల నీటి ట్యాంకులను, తరగతి గదులను ప్రాంగణమును శుభ్రపరచి, దోమల మందు స్ప్రే చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎ. వెంకటేశ్వర రావు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్లకు బకాయిలు తక్షణమే ఇవ్వాలి

## సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి



పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): అర్ధాకలితో అల్లాడుతుతున్న శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్స్ 11నెలల 15రోజుల వేతన బకాయిలు తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టిసీమ(కన్నాపురం అడ్డరోడ్డు)వద్దశ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్స్ బకాయి వేతనాలు కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి, సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ ల బృందం వారికి మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి 17మండలాల్లో 200గ్రామాలలో సుమారు 6లక్షల మంది ప్రజలు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ పథకంలో 18ఏళ్లుగా 110 మంది కార్మికులు పనిచేస్తున్నా, కార్మికుల సంక్షేమం ఈ పాలకులకు పట్టడం లేదని విమర్శలు చేశారు. 11నెలల వేతనాలు బకాయిలు ఉంటే కార్మికులు కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుదీర్ఘ కాలంగా ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పి ఎఫ్,వంటి సదుపాయాలు నేటికీ కల్పించకపోవడం బాధాకరం అన్నారు. ఎన్నికలకు ముందు శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న కార్మికులను దత్తత తీసుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడిన కార్మికులను గాలికి వదిలేయడం ఈ కూటమి ప్రభుత్వంకు తగదన్నారు. బకాయి వేతనాలు కోసం నిరసన చేస్తున్న కార్మికులతో ప్రభుత్వం,అధికారులు తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో కలసి వచ్చే సంఘాలు,ప్రజానీకంతో కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి పోలవరం ఏటిగట్టు సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ అనంతరం మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జి శివ సత్యనారాయణ, సెక్రటరీ ఎ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ బొంత ప్రసాద్, ఉప కార్యదర్శి యం శ్రీనివాస్,సి హెచ్ పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కార్యక్రమం




ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారన్నారని, మహిళా సాధికారతఅనే ఆలోచన ముఖ్యమంత్రి మనసుకు దగ్గరగా ఉంటుందని దీనిలో భాగంగానే ఆనాడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును ఇచ్చారు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో సొసైటీ వద్ద స్త్రీ శక్తి"మహిళా కు ఉచిత బస్సు, సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం తోడ్పడుతుందన్నారు. మహిళలు ఎవరూ ఖాళీగా ఉండవద్దు అనీ, ఏదో ఒకటి నేర్చుకోవాలని, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.గ్రామీణ మహిళలు, కళాశాలలకు వెళ్లే బాలికలు, వయసులో ఉన్న మహిళలకు ఈ పథకం ప్రయోజనంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3 వేల పెన్షన్ నాలుగు వేలకు, దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు , రైతు భరోసా కింద రూ.7 వేలు, తల్లికి వందనం పేరిట రూ.13 వేలు అందజేయడంతో పాటు, నేడు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి, సంక్షేమం రెండు ముందడుగు వేశాయన్నారు. సూపర్ సిక్స్ హామీలను అన్నింటిని సంవత్సరంలోపే అమలు చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంపొందేలా మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ ఆలోచనే స్త్రీ శక్తి పథకం అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల మందికి ఉచిత బస్సు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కుటుంబ బంధాలు బలపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సిబ్బంది కొరత అవసరమైన వనరుల లభ్యతలో ఆలస్యం



ఏలూరుజిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): పోలవరం నియోజకవర్గానికి చెందిన ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న శ్రీ సత్య సాయి బాబా మంచినీటి పథకం లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డిఆర్సి సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అనేకకాలంగా వేతన సమస్యలు, సాంకేతిక సిబ్బంది కొరత, అవసరమైన వనరుల లభ్యతలో ఆలస్యం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే పథకం సక్రమంగా కొనసాగడంలో ఆటంకాలు కలుగుతాయని మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు స్వచ్ఛమైన తాగునీరు పొందుతున్నందున, ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు సిబ్బంది నియామకాలు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. డిఆర్సి మీటింగ్ లో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సహా ఉన్నతాధికారులు ఎమ్మెల్యే అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించి, త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జిల్లాలో ఎరువులు కొరత లేదు

### సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ - కె.వెట్రిసెల్వి



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు మండలం చాటపర్రు సొసైటీ ఎరువుల సరఫరా, గోడౌన్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు.రిజిస్టర్లను,గోడౌన్ లో స్టాకును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సరిపడా ఎరువులు నిల్వలు ఉన్నాయని ఏటువంటి కొరత లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ముఖ్యంగా యూరియా సరఫరాపై ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని, రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి గురించి రైతులకు అవగాహన కల్పించి వారితో వినియోగించాలని తెలిపారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువుల సరఫరా చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. యూరియాని అవసరం మేరకు దఫదఫాలుగా రైతులకు సరఫరా చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.అక్రమంగా ఎరువులు నిల్వ ఉంచేవారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగు చేసినా అధిక ధరలకు అమ్మినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,ఫిషరీస్ డిడి బి. నరసయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, తహశీల్దారు జి.విజయకుమార రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి డి వెంకటేశ్వర్లు, సొసైటీ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

### ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతి ర్యాలీ




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రపంచ శాంతి కొరకై గన్నవరం గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించడం అయినది మరియు సేవా కార్యక్రమంలో భాగంగా చింతలపూడి వరప్రసాద్ అనే కార్మికుడు ప్రమాదంలో శారీరక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న అతనికి రెండు వేల





రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు మరియు వైద్య నిమిత్తం మందుల అవసరాల కొరకై మూడు వేల రూపాయలు నగదు అందించటమైనది తదుపరి శాంతి ర్యాలీని మానవతా కార్యాలయం వద్ద ప్రారంభించి బస్టాండ్ మీదగా కొత్తపేట సెంటర్ మరియు పోలీస్ స్టేషన్ మీదగా గాంధీ చౌక్ మీదుగా వెంకటేశ్వర థియేటర్ సెంటర్ మీదుగా నిర్వహించడమైనది అనంతరం సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ కు విద్యార్థుల అవసర నిమిత్తం వార్డెన్ ప్రకాష్ కి 25 చాపలు మూడు కూలింగ్ వాటర్ క్యాన్లు మరియు రెండు చార్జింగ్ లైట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అందించటం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నవారు చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి కన్వీనర్ కర్రా వరప్రసాద్ అధ్యక్షులు వీసం ప్రసాదరావు కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు ఈసీ ఎడ్యుకేషన్ సయ్యద్ లాల్ సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు సభ్యులు గన్నే వెంకట్రావు టంకాల జగన్ వడ్లమూడి చంద్రశేఖర్ తిరువీధి కిషోర్ పువ్వల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## యార్లగడ్డ క్షేమం కై కాలినడకన దుర్గమ్మ సన్నిధికి




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గత పది రోజుల నుండి వైరల్ ఫీవర్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గన్నవరం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుత్వరగా కోలుకుని మంచి ఆరోగ్యంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులకు చేపట్టాలని నియోజవర్గంలో యార్లగడ్డ యువ సైన్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు కనకదుర్గమ్మ తల్లి దేవాలయం నుండి కాలినడకన విజయవాడ ఇంద్రకీలాద్రి పై ఉన్న కనకదుర్గమ్మ తల్లి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించనున్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు త్వరగా కోలుకుని నియోజకవర్గంలో పర్యటించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు కోరుకుంటున్నారు.




## డీఎస్సీ ఫలితాలలో 25 వ ర్యాంక్ సాధించిన తుపాకుల అనిత

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణ తూర్పు వీధికి చెందిన తుపాకుల ఆంజనేయులు రెడ్డి కుమార్తె తుపాకుల అనిత డీఎస్సీ ఫలితాలలో 25వ ర్యాంక్ సాధించింది రైతు కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ ఉద్యోగం సాధించినటువంటి తుపాకుల అనిత కు కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజం పట్ల ఎమ్మార్పీఎస్ కు బాధ్యత పెరిగింది : మంద వేణు మాదిగ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఎస్సీ వర్గీకరణ నేడు సాధించామంటే ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పోరాటస్ఫూర్తితో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించడం వలనే సాధ్యమైందని అందుకు సమాజం పట్ల ఎమ్మార్పీఎస్ కు బాధ్యత పెరిగిందని ఎం ఎస్ పి మరియుఎమ్మార్పీఎస్ నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ అ న్నారు స్థానిక ఇందుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభించడం వల్లే వర్గీకరణ సాధ్యమైందని అలాగే అనేక సంక్షేమ పథకాలు మందకృష్ణ మాదిగ పోరాటము ద్వారానే సాధ్యపడ్డాయి అని మరెన్నో సమస్యలు పరిష్కార దిశగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేయవలసి ఉందని అందుకు యువత ప్రతి ఒక్కరు ఉద్యమంలోకి వచ్చి ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయాలని కోరారు అనంతరం ఇందుపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షులుగా మంద సాత్విక్ మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద ప్రవీణ్ మాదిగ అధికార ప్రతినిధి అంగలకుదురు దుర్గాప్రసాద్ మా దిగ ఉపాధ్యక్షులుగా మందా శ్రీకాంత్ మాదిగ కలపాల యాదిత్య మాదిగ బోకినెల అజయ్ మాది గ ప్రధాన కార్యదర్శిగా నాగిపోగు ఆదిత్య మాదిగ ప్రచార కార్యదర్శి నాగిపోగు ఆదిత్య మాదిగ కార్యదర్శులు మొవ్వ సుందర్ మాదిగ సాకేపల్లి రాజశేఖర్ మాదిగ తోపాటు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

## ఘనంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): స్వాతంత్రియ సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు. శనివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు న్యాయవాదిగా పనిచేస్తూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన చరిత్ర ప్రకాశం పంతులుదని ఆయన అన్నారు.ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన నీతి నిజాయితీలతో పనిచేశారని ఆయన అన్నారు.ప్రకాశం పంతులు జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గొడుగులు పంపిణీ చేసిన....

### కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణంలో జరిగినటువంటి రైతు సంబరాల సభ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రైతు సంబరాల సభకు తరలివచ్చిన రైతులకు గొడుగులు, టీ ప్లాస్కులు సమకూర్చారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రైతులకు కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు చేతుల మీదగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బ్రహ్మయ్య,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, టిడిపి నేతలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు సంబరాల సభ విజయవంతం

### గొడుగులు ప్లాస్కులు పంపిణీ చేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణంలో ఆగస్టు 13వ తారీఖున జరిగిన అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ కనిగిరి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అంగరంగ వైభవంగా అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది ఈ సభ వ విజయవంతమైన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



శనివారం రైతులకు గొడుగులు, టీ ప్లాస్కులు సమర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రైతులకు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు మరియు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, టిడిపి నేతలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన కనిగిరి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): మండలం లోని వగ్గంపల్లి గ్రామ సచివాలయం లో కనిగిరి శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు.ఈ



సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ కనిగిరి వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఎక్కడ కూడా రైతులకు యూరియా కొరత లేదు అని వివరించడం జరిగింది. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులకు పూర్తి గా సహాయ సహకారాలు అందిస్తారు అని ఇది మంచి ప్రభుత్వమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి సర్పంచ్ సుబ్బయ్య,గ్రామ టీడీపీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సొమ్మును స్వాహా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

### శ్రీనిధి ఏజీఎం చెన్నకేశవులకు ఫిర్యాదు చేసిన డ్వాక్రా సభ్యులు



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): డ్వాక్రా సొమ్ములు స్వాహా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డ్వాక్రా సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం వెలుగు కార్యాలయంలో శ్రీనిధి ఏజీఎం చెన్న కేశవులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా సభ్యులు మాట్లాడుతూ జగదీశ్వరి గ్రూపు 3 లక్షలు రుణం తీసుకొని పూర్తిగా చెల్లించగా 76 వేలు బాకీ ఉన్నట్లు చూపిస్తున్నారని అన్నారు. అంబికా గ్రూపు 3 లక్షలకు పూర్తిగా కట్టగా 1.30 లక్షలు స్వాహా చేశారని, జగదంబ గ్రూపు3.50 లక్షలు తీసుకోగా,1.60, లక్షలు స్వాహా చేశారని అన్నారు. భువనేశ్వరి 2.25 లక్షలు తీసుకోగా 80 వేలు స్వాహా చేశారని అన్నారు. చంద్రమౌళి గ్రూపు మూడు లక్షల రుణం తీసుకొని పూర్తిగా చెల్లించిన 65 వేలు ఇంకా చెల్లించాలని చూపిస్తున్నారని మొత్తం ఐదు గ్రూపులకు గాను 4 లక్షల సంబంధిత విఓఏ సభ్యురాలు స్వాహా చేసినట్లు డ్వాక్రా సభ్యులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని జి ధనలక్ష్మి, కె నిర్మల, జి సూర్యకుమారి, జగదాంబ, తదితరులు వాపోయారు. జరిగిన సంఘటనపై శ్రీనిధి ఏజీఎం కే చెన్నకేశవులు మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా 95 శాతం గ్రూపులకు శ్రీనిధి అందజేశామని 92 శాతం రికవరీ అయిందని తెలిపారు. ఓవర్ డ్యూ 4 లక్షలు మిగిలి ఉందని అన్నారు. ఓవర్ డ్యూ ఉన్న నాలుగు లక్షలు డ్వాక్రా సభ్యులు తాము కట్టిన సొమ్ము విఓఏ సభ్యురాలు కాజేసిందని ఫిర్యాదు చేశారని దానిపై పూర్తి విచారణ చేసి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకొని గ్రూపు సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే డ్వాక్రా సంఘాల సభ్యులు నగదు లావాదేవీలు కాకుండా ఆన్లైన్ ద్వారా చెల్లింపులు జరపాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన విధంగా నేరుగా బ్యాంకులో, కాకపోతే క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి సి అరుణ కుమారి సిబ్బంది డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో మరియు క్రమశిక్షణతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకుందాం

### సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, సబ్ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో గణేష్ మండపాలు నిర్వహిస్తున్న కమిటీ మెంబర్లకు పూర్తి బాధ్యత ఉంటుందని వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేస్తున్న కమిటీ మెంబర్లకు మండపాలు వద్ద సీసీ కెమెరాలు బిగించాలని భక్తి శ్రద్ధలతో మరియు క్రమశిక్షణతో వినాయక చవితి నిర్వహించుకోవాలని మండపాల వద్ద కమిటీ వారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు అన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతోపాటు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వారు స్పష్టం చేశారు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని పోలీస్ వెబ్సైట్




ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సింది ఉంటుందని దరఖాస్తు పై పోలీసు ప్రత్యేక సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తారని ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలని తెలిపారు శాంతి భద్రతలతో సామరస్యంగా ఉత్సవాలను జరుపుకోవాలని వారి ఇరువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అరవింద రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, మెంట నరసింహారావు, పోలీస్ సిబ్బంది మరియు గణేష్ ఉత్సవముల కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

### ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకుందాం

## సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు పట్టణ యువత అధ్యక్షులు మెంట నరసింహారావు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో గణేష్ మండపాలు నిర్వహిస్తున్నటువంటి కమిటీ సభ్యులకు పామూరు మండల సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు మరియు పట్టణ యువత అధ్యక్షులు మెంట నరసింహారావు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో మరియు పోలీసు వారికి సహకరిస్తూ జరుపుకుందామని గణేష్ మండపాల వద్ద ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న జరుగుతాయని తెలిసిన పోలీసు వారికి తెలియజేస్తూ అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకుందామని నిమజ్జనం కు పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, పోలీస్ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన... పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి మెంట నరసింహారావు, బండ్ల నారాయణ



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్, (శుభోదయం న్యూస్): మాలకొండలో వెలిసినటువంటి శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పామూరు పట్టణ పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ యువత అధ్యక్షులు మెంట నరసింహారావు, శ్రీ మదన వేణుగోపాలస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు బండ్ల నారాయణ, సరాబు చంద్ర,పంచాయతీ సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు

## 153వ జయంతి వేడుకలు



(శుభోదయం న్యూస్) బాపట్ల : జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో శనివారం జరిగాయి. ఏర్పాటుచేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఫలాలు అట్టడుగునున్న ప్రజలందరికీ అందేలా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రకాశం పంతులు ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం

### వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా వాడటం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యం మరియు పర్యావరణంపై కలిగే ప్రభావాలపై అవగాహన ర్యాలీని వ్యవసాయ కళాశాలలో ప్రారంభిస్తూ ఆమె గాలి నీరు మట్టి ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలుషితం అవుతున్నాయని తద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల ద్వారా విషవాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం రోజురోజుకీ పెరిగిపోతుందని, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి లోపల నిలిచిపోవడం వల్ల నేల కాలుష్యం కూడా పెరిగిపోతుందని దీనివల్ల పర్యావరణానికి హాని కలగటమే కాక ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. పర్యావరణానికి పెను సవాలుగా మారిన ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించుకునేందుకు అవగాహన కల్పించేందుకై వ్యవసాయ కళాశాల విద్యార్థులచే పట్టణ వీధులలో ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను జనపనార సంచులను వాడవలసిందిగా ఆమె కోరారు. విద్యార్థులు "ప్లాస్టిక్ ని నిర్మూలిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని ప్రకార్డులను చేతపట్టుకుని నిర్వహించిన ఈ ర్యాలీ వ్యవసాయ కళాశాల నుంచి గడియార స్తంభం సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు ఎంతో ఆసక్తికరంగా జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం అంటూ నినాదాలు ఇచ్చారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం నిర్వహణలో నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. రమాదేవి, డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ బి. రవీంద్రారెడ్డి, డాక్టర్ అబ్దుల్ సలీం, డాక్టర్ జి. వినయ్ కుమార్ మరియు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 28వ మహాసభను విజయవంతం చేయండి



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల సందర్భంగా చలో ఒంగోలుకు బయలుదేరిన బాపట్ల మండలం బస్సును సిపిఐ జండాను ఊపి ప్రారంభిస్తున్న సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## బస్వాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలో గల బస్వాపూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మిక తనఖీ చేశారు . ఇట్టి ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ బస్వాపూర్ లోని ఆరోగ్య ఉప కేంద్రం లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు . గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు , వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు . అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు భిక్నూర్ వైద్యాధికారి డా.యేమీమా ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం

**ఉపాధ్యాయుడు దివంగత కుంచెం శ్రీశైలం పేరిట ఆయన కుమారుడు విజయ్ కుమార్ విరాళం..**

**ఎమ్మెల్యే చేతికి చెక్కు అందజేత.. అభినందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

అక్షరధాతగా, ఉపాధ్యాయుడిగా దశాబ్దాల పాటు సేవలు అందించిన తన తండ్రి జ్ఞాపకార్థం తనయుడు విద్యాసంస్థకు భారీ విరాళాన్ని ఇచ్చి తన ఔదార్యాన్ని చాటాడు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చెందిన షాద్ నగర్ వాసి విజయ్ కుమార్ తన తండ్రి దివంగత కుంచెం శ్రీశైలం పేరిట షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. విజయ్ కుమార్ తండ్రి తనకు గురువు లాంటి వారని, అతని తల్లితండ్రులను సొంత కొడుకులా చూసుకునేదని తెలిపారు. అతని సోదరుడు తనతో పాటు చదువుకున్నాడని, వారి కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందని వెల్లడించారు. ఈరోజు కళాశాల కోసం సాయం చేసేందుకు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులదే- ఎస్సై రాజేష్

జనగామ లోనిస్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలోని విద్యార్థుల యొక్క నాయకత్వ లక్షణాలను వెలికి తీసే పనిలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులకు లీడర్స్ ఎన్నికలను నిర్వహించి వారిలో గెలిచిన వారికి ఈరోజు పాఠశాలలో బాధ్యతలను అప్పగించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎస్సై రాజేష్ పాల్గొని వారికి బ్యాడ్జెస్ ఇచ్చి వారిని అభినందించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల పై చాలా ఉంది అని విద్యార్థులు అన్ని విషయాలలో అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ సమాజానికి ఎనలేని కృషి చేయాలని, మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సమాజంలో ఎవరైనా ఇలాంటి అలవాట్లు ఉన్న వారిని మంచి దారిలో నడిపించే బాధ్యత కూడా విద్యార్థులపై ఉన్నదని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎన్నో కష్టనష్టాలకు ఓడ్చి వారిని చదివిస్తున్నందుకు వారికి పేరు ప్రతిష్టలు తేవాలని ప్రసంగించడం జరిగింది అలాగే పాఠశాల ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి పసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అని పాఠశాల దశలోనే వారికి అన్ని విధాల విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు దీనిలో పిఈటి శ్రీధర్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత తోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుని తీవ్ర ఆగ్రహం

:నిర్మల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు ఎరువుల కోసం గంటల తరబడి క్యూ కట్టాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమని ఆయన ధ్వజమెత్తారు.రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు:దేశంలోనే అత్యధికంగా వరి పండించే తెలంగాణకు ఎరువుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని సయ్యద్ హైదర్ ప్రశ్నించారు. రాజకీయ విభేదాల కారణంగా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. రబీ సీజన్‌కు యూరియా అత్యవసరం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అందినట్లు ఆయన తెలిపారు.బ్లాక్ మార్కెట్‌పై చర్యలు శూన్యం:ప్రభుత్వ పెద్దల అండతో కొంతమంది బడా వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సయ్యద్ హైదర్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని, లేకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాధిక్, వినోద్, హైమద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ పార్లమెంటేరియన్, నల్లగొండ పార్లమెంట్

### మాజీ సభ్యులు, సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ ఎం

### నల్గొండ జిల్లా కమిటీ సంతాపం.

ఉత్తమ పార్లమెంటేరియన్, నల్లగొండ పార్లమెంట్ మాజీ సభ్యులు, సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని లిజిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికరి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి ఉద్యమంతో ప్రారంభమైన ఆయన జీవితం సిపిఐ అఖిలభారత కార్యదర్శి వరకు పనిచేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అఖిలభారత కార్యదర్శి ఉన్న సమయంలో నాటి ఎన్డీఏ, మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను ఏకం చేయడంలో తన పాత్రను పోషించారని, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి 1998, 2004లో ఎన్నికయ్యారని చెప్పారు. అలాగే 1999, 2009లలో పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ఉద్యమించారని, తను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కాలంలో అటవీ హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం విద్య హక్కు చట్టం అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందాలని పార్లమెంట్లో తన గళం వినిపించారని గుర్తు చేశారు. పలు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల్లో సభ్యులుగా, కొన్ని కమిటీలకు చైర్మన్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగునీటి సమస్యపై అనేక ఉద్యమాలు, విద్యుత్ పోరాటంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన మరణం సిపిఐ తో పాటు ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని, ఆయనకు మరోసారి విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీకి ప్రగాఢ సానుభూతిని సిపిఐఎం నల్లగొండ జిల్లా కమిటీ తెలియజేస్తుందని చెప్పారు.

## వర్షానికి చెదిరిపోయిన రహదారి రాకపోకలకు అడ్డంకి

### గుంతల మయంగా మారిన ...

### చేన్నారెడ్డి గూడ చెగిరెడ్డి ఘనపూర్ రహదారి

తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్

చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే మా ఉద్యమాన్ని విస్తృత పరుస్తామని హెచ్చరించారు.ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ....ప్రతిరోజూ పల్లెలో నుంచి బయటకు వెళ్లడానికి రహదారి లేక మాకు పాదయాత్ర తప్పడం లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సమయంలోనూ ఇక్కడి నుంచి బయటికెళ్లడం కష్టతరమైందని వాపోయారు.ఈ సమస్యపై స్థానిక నేతలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి గొబ్రియ నాయక్, ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు బిఆర్ఎస్ పార్టీ చింతకుంట తండా అధ్యక్షులు మాన్యా నాయక్, చందు నాయక్, స్థానిక నాయకులు,కుమాం

# ఎరిక్షన్ బాబు ఎవరి వైపు... కార్యకర్తలు వైపా...? వలరాజు వైపా...?

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే అందరూ ఏకతాటిపై నడవాల్సిందే

### అందరినీ కలుపుకొనిపోయే నాయకుడిని నియమిస్తేనే ప్రయోజనం




త్రిపురాంతకం, మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్): త్రిపురాంతకం మండల టీడీపీ నూతన అధ్యక్షుడి ఎంపికపై సందిగ్ధత నెలకొంది. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నూతన అధ్యక్షుల ఎంపిక దాదాపు ఒక కొలిక్కి వచ్చినప్పటికీ త్రిపురాంతకం మండలంలో మాత్రం తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మేకల వలరాజు అధ్యక్షుడిగా ఉండగా రెండోసారి ఆయనను కొనసాగించేందుకు మండలంలో దాదాపు 90 శాతం మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇష్టపడటం లేదు. ఆయన పనితీరు బాగా లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అందరినీ కలుకొనిపోవడంలో విఫలమయ్యాడనే విమర్శలు ఉన్నాయి. ఆయన తప్ప ఇంకెవరిని నియమించినా మాకు అభ్యంతరం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించగల సమర్థుడైన నాయకుడు ఉంటే మంచి ఫలితాలు వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు సమావేశమై వలరాజు కాకుండా ఇంకెవరికి మండల అధ్యక్ష పదవి ఇచ్చినా మద్దతు తెలపాలని నిర్ణయించుకున్నట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు యర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీకి ఒక సవాల్ గానే చెప్పవచ్చు.



త్రిపురాంతకం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ పదవిని కైవసం చేసుకోవాలంటే అందరికీ సుపరిచితుడైన వ్యక్తి మండల పార్టీ అధ్యక్షుడిగా ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ ఓడిపోతే నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఇన్ పదవి విషయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పునరాలోచించే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వైసీపీ కంచుకోట అయిన పులివెందుల జెడ్పీటీసీ స్థానాన్ని ఇటీవల అక్కడి టీడీపీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో ఈసారి ప్రతి మండలాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాల్సి ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ గెలవలేకపోయినా వైసీపీ మెజార్టీని మాత్రం భారీగా తగ్గించగలిగారు. స్థానిక సంస్థలలో వైసీపీని మట్టి కరిపించాలంటే టీడీపీ నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలి. ఇది జరగాలంటే మండలానికి నూతన అధ్యక్షుడిని నియమిస్తేనే సాధ్యమవుతుందని క్యాడర్ చెబుతుండటం గమనార్హం. ఈ విషయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీని ఓడించి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెక్ పెట్టాలని ఎరిక్షన్ బాబు పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో మండలంలో వైసీపీతో లాలూచీ పడే నాయకులను కాకుండా ఢీ అంటే ఢీ అనే నాయకుడిని మండల టీడీపీ అధ్యక్షుడిగా నియమిస్తేనే ఫలితం ఉంటుంది. ఇటీవల ఎంపీపీ పదవి విషయంలో ఎరిక్షన్ బాబు వ్యూహం ఫెయిలైంది. అందువల్ల క్యాడర్ లో మరింతగా ఉత్సాహం నింపాలంటే వారు కోరుకున్నది జరగాలి. లేకపోతే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నా ప్రయోజనం ఉండదు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే మండలంలో టీడీపీ కార్యకర్తలు మొత్తం నూతన అధ్యక్షుడి నియమించాలని కోరుతున్నారు. మరి ఎరిక్షన్ బాబు టిడిపి కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తారో లేదో వేచి చూడాలి.

## ప్రజల ఆలోచనా విధానం మారాలి : సిఎం చంద్రబాబు




పెద్దాపురం (కాకినాడ) : స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అంటువ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు అని విమర్శించారు. ప్రజారోగ్యాన్ని వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు అని ధ్వజమెత్తారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే తన ఏకైక కోరిక అని చంద్రబాబు చెప్పారు. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి అని, ఈ ప్రపంచంలో ఏదీ వళథా కాదు.. చెత్త నుంచి సంపద సఅష్టించొచ్చునని అన్నారు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## సిఫారసు లేఖలు ఇవ్వడమే తప్పుగా వైసిపి చిత్రీకరిస్తోంది



నెల్లూరు: సిఫారసు లేఖలు ఇవ్వడమే తప్పుగా వైసిపి చిత్రీకరిస్తోందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ విషయంలో వైసిపి దుష్ప్రచారంపై శ్రీధర్‌రెడ్డి నెల్లూరులో మీడియా సమావేశం నిర్వహించారు.. శ్రీకాంత్‌కు పెరోల్ ఇవ్వాలని ఆయన తండ్రి, సోదరుడు వస్తే సిఫారసు లేఖ ఇచ్చానన్నారు. తానిచ్చిన లేఖను తిరస్కరిస్తూ జులై 16న అధికారులు సమాధానం పంపారని వివరించారు. జులై 30న అధికారులు పెరోల్ మంజూరు చేశారన్నారు. నా సిఫారసు లేఖను తిరస్కరించిన 14 రోజుల్లోనే అధికారులు ఎలా పెరోల్ ఇచ్చారో? వైసిపి హయాంలో ఇదే శ్రీకాంత్‌కు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య లేఖలు ఇచ్చారు. వాటిని ఆధారం చేసుకుని పెరోల్ కూడా ఇచ్చారు. సిఫారసు లేఖలు ఇవ్వడమే తప్పుగా చిత్రీకరిస్తున్న వైకాపా.. అప్పుడు శ్రీకాంత్‌ను ఎలా బయటకు తెచ్చింది? ఎమ్మెల్యేలు ఇచ్చిన లేఖలను నేను తప్పుపట్టను. లేఖలు సాధారణం, అధికారులు నిర్ణయం తీసుకుంటారు. రాజకీయ జీవితంలో ప్రతిదీ గుణపాఠమే. ఇకపై భవిష్యత్తులో ఎవరికీ పెరోల్ సిఫారసు చేయను." అని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్ ఆందోళన..
## ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగి..!




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు జగన్.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్ధాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు మాత్రమే.. కానీ, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్..

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల బీభత్సం..
## సహాయక చర్యలు ఊపందుకున్నాయి..!

**న్యూఢిల్లీ,:** ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలు ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. థరాలి మార్కెట్ ప్రాంతం, థరాలి తహసీల్ కాంప్లెక్స్‌తో సహా పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ వర్షాల కారణంగా ఒకరు మరణించగా, మరొకరు గల్లంతయ్యారని సమాచారం. ఇళ్లు, దుకాణాలు, వాహనాలు నీటిలో చిక్కుకుని నష్టపోయాయి. సగ్వారా గ్రామంలో ఒక భవనం శిథిలమై, లోపల ఒక బాలిక చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు. స్థానికులు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. చెప్డాన్ మార్కెట్‌లోని పలు దుకాణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. థరాలి-గ్వాల్డామ్, థరాలి-సగ్వారా రహదారులు మూతపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నివాసం కూడా నీటిలో మునిగింది. అధికారులు బాధితులను ఆదుకునేందుకు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నాయి. బాధిత ప్రాంతాల్లో రెస్క్యూ బృందాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించబడుతున్నారు. వర్షాల తీవ్రత తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# భారత్ - బ్రిటన్ మధ్య స్నేహ వారధి.. పాల్

### ఇండో-బ్రిటిష్ అసోసియేషన్‌కి శ్రీకారం
### బహుళజాతి దిగ్గజం కపారో గ్రూప్ ఏర్పాటు
### సంక్షేమ కార్యక్రమాలకు భారీగా విరాళాలు



న్యూఢిల్లీ: పారిశ్రామిక దిగ్గజం స్వరాజ్ పాల్ పంజాబ్‌లోని జలంధర్‌లో 1931 ఫిబ్రవరి 18న జన్మించారు. ఆయన తండ్రి ప్యారేలాల్ స్థానికంగా చిన్నపాటి ఉక్కు ఫౌండ్రీని నడిపేవారు. స్వరాజ్ పాల్ 1949లో పంజాబ్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తి చేశాక అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో (ఎంఐటీ) మెకానికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్స్, మాస్టర్స్ చేశారు. స్వదేశానికి తిరిగొచ్చాక కుటుంబ వ్యాపారమైన ఏపీజే సురేంద్ర గ్రూప్‌లో చేరారు. అయితే, ల్యూకేమియాతో బాధపడుతున్న కుమార్తె అంబికాకు మెరుగైన వైద్యచికిత్స కోసం 1966లో ఆయన బ్రిటన్‌కి వెళ్లారు. కానీ, దురదృష్టవశాత్తూ నాలుగేళ్లకే కుమార్తె కన్ను మూయడంతో విషాదంలో మునిగిపోయిన పాల్.. ఆ తర్వాత ఆమె పేరిట అంబికా పాల్ ఫౌండేషన్ అనే చారిటబుల్ ట్రస్టును ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా బాలల విద్య, ఆరోగ్యానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల కోసం మిలియన్ల కొద్దీ పౌండ్లను విరాళంగా ఇచ్చారు. 1968లో లండన్ ప్రధాన కేంద్రంగా కపారో గ్రూప్‌నకు స్వరాజ్ పాల్ శ్రీకారం చుట్టారు. తర్వాత రోజుల్లో అది బ్రిటన్‌లోనే అతి పెద్ద స్టీల్ కన్వర్షన్, డిస్ట్రిబ్యూషన్ వ్యాపార దిగజాల్లో ఒకటిగా ఎదిగింది. ప్రస్తుతం బ్రిటన్, భారత్, అమెరికా, కెనడా తదితర దేశాల్లో ఏటా 1 బిలియన్ డాలర్ల ఆదాయంతో కార్యకలాపాలు సాగిస్తోంది.

### లెజెండ్..

లార్డ్ స్వరాజ్ పాల్ మృతిపై ఇరు దేశాలకు చెందిన పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. బ్రిటన్-భారత్ మధ్య వారధిగా వ్యవహరించిన పాల్ తనకు స్ఫూర్తిప్రదాత అని కోబ్రా బీర్ వ్యవస్థాపకుడు లార్డ్ కరణ్ బిలిమోరియా తెలిపారు. విద్య, వ్యాపారం, రాజకీయాలు ఇలా అన్ని రంగాల్లోనూ ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. వోల్వర్‌హ్యాంప్టన్ యూనివర్సిటీ చాన్సలర్‌గా వర్సిటీ అభివృద్ధిలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారని విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చెయిర్ ఏంజెలా స్పెన్స్ పేర్కొన్నారు. బ్రిటన్‌లోని అనేక మంది భారతీయులకు మార్గదర్శిగా నిల్చిన 'లెజెండ్' అని పాల్‌ను సన్ మార్క్ వ్యవస్థాపకుడు లార్డ్ రామీ రేంజర్ అభివర్ణించారు. భారత్-బ్రిటన్‌ను మరింత చేరువ చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేయడంలో ఆయన చెరగని ముద్ర వేశారని లండన్‌లోని భారత హైకమిషన్ ప్రధాని మోదీ సోషల్ మీడియా వ్యాఖ్యలను రీపోస్ట్ చేసింది. ఆయన విదేశాల్లో భారత్‌కి గొంతుకగా నిల్చారని హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి పేర్కొన్నారు.

### ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కృషి..

భారత్-బ్రిటన్ మధ్య సంబంధాలను పటిష్టం చేసే దిశగా 1975లో ఇండో-బ్రిటీష్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన లార్డ్ పాల్ దానికి సుదీర్ఘకాలం చైర్మన్‌గా వ్యవహరించారు. పాల్ సేవలకు గుర్తింపుగా 1978లో బ్రిటన్ రాణి ఆయనకు నైట్‌హుడ్ ప్రదానం చేశారు. 1983లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ భూషణ్ పురస్కారంతో ఆయన్ను సత్కరించింది. పలు సంవత్సరాలుగా బ్రిటన్‌లో అత్యంత సంపన్నుల జాబితాలో ఆయన పేరు క్రమం తప్పకుండా ఉంటోంది. 2 బిలియన్ పౌండ్ల సంపదతో ఈ ఏడాది సండే టైమ్స్ రిచ్ లిస్ట్‌లో ఆయన 81వ స్థానంలో నిల్చారు. ఆరోగ్యం అంతగా సహకరించకపోతున్నప్పటికీ ఇటీవలి వరకు ఆయన హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి తప్పకుండా హాజరయ్యారు. 2008లో హౌస్ ఆఫ్ లార్డ్స్ డిప్యూటీ స్పీకర్‌గా పాల్ వ్యవహరించారు. తద్వారా భారత నేపథ్యంతో, ఆ బాధ్యత చేపట్టిన తొలి వ్యక్తిగా ఘనత సాధించారు. 2000 నుంచి 2005 వరకు ఇండియా-యూకే రౌండ్ టేబుల్‌కి కో-చెయిర్‌గా వ్యవహరించారు. 2009లో బ్రిటన్ మోనార్క్‌కి సలహా మండలి అయిన ప్రీవీ కౌన్సిల్ సభ్యుడిగా కూడా ఆయన నియమితులయ్యారు. మరోవైపు, వ్యక్తిగత జీవితంలో ఆయన్ను విషాదాలు వెన్నాడాయి. 2015లో కపారో గ్రూప్ సీఈవోగా వ్యవహరిస్తున్న కుమారుడు అంగద్ పాల్, 2022లో ఆయన భార్య అరుణ మరణించారు. దీనితో వారి స్మారకార్థం తలపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలకు ఆయన మరింత సంపద, సమయం వెచ్చించారు. భార్య మరణానంతరం అంబికా పాల్ ఫౌండేషన్ పేరును అరుణ అండ్ అంబికా పాల్ ఫౌండేషన్‌గా మార్చారు. 2023 ఫిబ్రవరిలో లండన్‌లోని చారిత్రక ఇండియన్ జింఖానా క్లబ్‌లో లేడీ అరుణ స్వరాజ్ పాల్ హాల్‌ని ప్రారంభించారు.

# ముంబై చేస్తున్న హెచ్చరిక!

ప్రణాళికాబద్ధంగా లేని పట్టణీకరణను పరిహసిస్తూ తరచు ప్రకృతి వైపరీత్యాలు విరుచుకు పడుతున్నా పాలకులు మేల్కొనటం లేదనటానికి మళ్లీ నీట మునిగిన ముంబై మహానగరమే సాక్ష్యం. ముంబై దక్షిణ ప్రాంతంలో గురువారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో ఏకధాటిగా 300 మి.మీ., పశ్చిమ శివారు ప్రాంతంలో 200 మి.మీ. వర్షం కురిసిందంటే కుంభవృష్టి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. నిన్నంతా దాదాపు ప్రశాంతంగానే ఉన్నట్టు కనబడిన ఆ మహానగరం, మళ్లీ భారీ వర్షాలుంటాయన్న హెచ్చరికలతో బెంబేలెత్తుతోంది. ఏటా వర్షాకాలంలో కనీసం ఒక్కసారైనా వరదలు ముంబైని పలకరించటం ఆనవాయితీ. ఈసారి మే నెలలోనే ఒక రోజు నడుంలోతు వరదల్లో నగరం నానా యాతనలూ పడింది. ఆ నెలలో కొత్తగా ప్రారంభమైన వొర్లి మెట్రో స్టేషన్ భారీ వరదతో వణికిపోయింది. రెండు నెలలు గడిచాయో లేదో మళ్లీ నగరానికి కుంభవృష్టి తప్పలేదు. నిరుడు 21 దఫాలు 100 మి.మీ. వర్షం పడిందని గణాంకాలు చెబుతు న్నాయి. వాతావరణంలో పెనుమార్పులు విపత్తుల తీవ్రతను పెంచాయి. అస్తవ్యస్థ పట్టణీకరణ ఈ సమస్యను వందల రెట్లు పెంచింది. ఈసారి వర్షాలవల్ల సంపన్నులు, సినీతారలు నివసించే ప్రాంతాలు సైతం వరద నీటన మునిగాయి. ఇటీవలే ఆర్భాటంగా ప్రారంభించిన మోనోరైల్ సైతం భారీ వర్షాలతో విద్యుత్ సరఫరా అందక గంటసేపు నిలిచిపోయింది. చివరకు అద్దాలు బద్దలుకొట్టి వందమంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాల్సి వచ్చింది. ముంబై తూర్పు శివారులోని మీథి నది ఆ మహానగరంపై విరుచుకుపడింది. అయిదు రోజులపాటు వరసగా కురిసిన వర్షాలతో ఆ నది కట్టు తెంచుకుని అటువైపుగల రైల్వే ట్రాక్‌లన్నిటినీ ముంచెత్తింది. అరేబియా సముద్రం భారీ కెరటాలతో అల్లకల్లోలంగా ఉండటంతో దానిలో కలవాల్సిన మీథి వరద నీరు కాస్తా వెనక్కొచ్చి నగరంలోని అనేక ప్రాంతాలను జలమయం చేసింది. హైదరాబాద్ నగరంలో మూసీ మాదిరిగా ముంబైలో మీథి నదిని కూడా మురికిమయం చేశారు. అందులో 70 శాతం మురికినీరు కాగా, 30 శాతం చెత్తాచెదారం, 10 శాతం పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యా లుగా కనబడు తున్నవన్నీ సారాంశంలో మానవ తప్పిదాల పర్యవసానం. గత యేభైయ్యే ళ్లుగా నగరాన్ని విస్తరించుకుంటూ పోవటమే తప్ప అందుకు తగిన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినవారు లేరు. అలాగని మీథి నది ప్రక్షాళనకు ప్రయత్నాలు జరగ లేదని కాదు. 2013%-%23 మధ్య బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ) రూ. 2,000 కోట్లు వ్యయం చేసింది. కానీ చివరకు తాజా వర్షాల ధాటికి మురికి నీటితో, ప్లాస్టిక్ వ్యర్థాలతో నివాస ప్రాంతాలన్నీ నిండిపోయాయి. 70వ దశకం వరకూ పరిశుభ్రంగా ఉండే ఆ నది మురికి కూపంగా మారిందంటే పాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే కారణం. భౌగోళికంగా ముంబై తీరం పశ్చిమ కనుమలకు దగ్గరలో ఉంది. వాటివల్ల నైరుతి రుతుపవనాల్లో గాలుల తీవ్రత హెచ్చుగా ఉంటుంది. అందుకే ఏటా భారీవర్షాలు, వరదలు తప్పవు. దేశ ఆర్థిక రాజధానిగా, ఢిల్లీ తర్వాత అత్యధిక జనసాంద్రత గల నగరంగా ముంబై మన దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణప్రదమైనది. దేశ జీడీపీలో ఆ నగరం వాటా దాదాపు 7 శాతం. కానీ వరదలు ముంచుకొచ్చిన ప్రతిసారీ మౌలిక సదుపాయాలు దెబ్బతినటం, ఉత్పాదకత పడకేయటం రివాజైంది. పునర్నిర్మాణానికి ఏటా రూ. 550 కోట్ల వ్యయమవుతోంది. నిజానికి ఈ సంక్షోభం అక్కడే కాదు... దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పాలకులనూ పునరాలోచనకు పురిగొల్పాలి. నగర నిర్మాణాల్లో ఎలాంటి మెలకువలు తీసుకోవాలో, పెద్ద నగరాల నిర్మాణంపై మోజువల్ల చివరకు జరిగేదేమిటో గ్రహించేలా చేయాలి. కానీ అదెక్కడా కనబడదు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతి తాజా వర్షాలకు ఎంత దయనీయ స్థితిలో పడిందో కనబడుతూనే ఉంది. పెద్ద నగరాల నిర్మాణంవల్ల జనసాంద్రత పెరిగి మౌలిక సదుపాయాల కల్పన అసాధ్యమవుతుందనీ, పైగా అభివృద్ధి మొత్తం ఒకే చోట కేంద్రీకరించటం వల్ల ఇతర ప్రాంతాలు ఎప్పటికీ ఎదుగూబొదుగూ లేకుండా ఉండిపోతాయనీ నిపుణులు హెచ్చరిస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు తలకెక్కటం లేదు. మన కోసం ప్రకృతి మారదు. మనమే దానికి అనుగుణంగా మారాలన్న స్పృహ పాలకులకు కలగాలి. మళ్లీ మళ్లీ మునుగుతున్న ముంబై మహానగరాన్ని చూసైనా గుణపాఠం నేర్వకపోతే భవిష్యత్తు క్షమించదు.



# కస్టడీ తీర్పు! ఇక ఆ ప్రజాస్వామ్యానికి అర్థమేమిటి?



ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాల స్థిరత్వాన్ని కాపాడడం దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకం. కానీ కేంద్రం ప్రవేశపెట్టిన "30 రోజుల కస్టడీలో ఉంటే పదవీచ్యుతి" బిల్లు ఆ బాధ్యతను విస్మరించి, సూటిగా ప్రజా స్వామ్యంపైనే దాడి చేస్తున్నది. పార్లమెంటు సమావేశాల చివరిరోజు సభలో పెట్టిన ఈ రాజ్యాంగ (130వ) సవరణ బిల్లులోని ప్రధాన నిబంధన ప్రకారం.. ఒక ప్రజాప్రతినిధి (ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రితో సహా) 30రోజుల పాటు కస్టడీలో ఉంటే, అతని పదవి తక్షణమే రద్దవుతుంది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్య విధానానికీ గొడ్డలిపెట్టు.అందుకే ఈబిల్లుపై ప్రతిపక్షాలు పార్లమెంటు లోపాలా వెలుపలా నిరసన వ్యక్తం చేస్తుండగా.. మన ప్రధానమంత్రి గారేమో 'యాభైగంటల కస్టడీతో ఉద్యోగాలే ఊడిపోతుంటే ప్రజాప్రతినిధులకు మాత్రం మినహాయింపెందుకు' అని ప్రవచిస్తున్నారు!దనిజమే.. పైకి ఇది ప్రధాని చెపుతున్నట్టుగా అవినీతి లేదా నేరాలపై కఠిన చర్యగానే కనిపిస్తుంది. లోతుగా పరిశీలిస్తేగానీ ఈ బిల్లులో దాగి ఉన్న రాజకీయ ఉద్దేశ్యమేమిటో బోధపడదు. ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలదోయడం, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను బలహీనపరచడమే లక్ష్యంగా తెచ్చిన బిల్లు అని అనిపించకమానదు. ఎంత న్యాయ విరుద్ధమైనదో కూడా తేటపడుతుంది. మన భారతీయ న్యాయసూత్రాల ప్రకారం.. నేరం నిరూపితమయ్యేవరకు ప్రతి నిందితుడూ నిర్దోషే. కానీ ఈ బిల్లు ఆ మూలసూత్రాన్ని తునాతునకలు చేస్తుంది. కోర్టుతీర్పు వెలువడకముందే, దోషిగా తేలకముందే, కేవలం 30 రోజుల రిమాండ్ ఆధారంగా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిని పదవి నుండి తొలగిం చడం ఎలా న్యాయమవుతుంది? ప్రస్తుత నియమాల ప్రకారం నేర నిరూపణ జరిగి, శిక్ష ఖరారయ్యాకే అనర్హులవుతారు. ఇందుకు భిన్నంగా రూపుదిద్దుకున్న ఈ బిల్లు న్యాయవ్యవస్థపైనా, ప్రజాస్వామ్య విలువలపైనా ప్రత్యక్షదాడి అంటూ ప్రతిపక్షాలు విమర్శించడం సత్యదూరం కాదు. ఇప్పటికే కేంద్రం వివిధ ఏజెన్సీల (ఇడీ, సీబీఐ, ఐటీ)ను లోబరుచుకుని, వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసి, తన జేబుసంస్థలుగా మార్చుకుని ప్రతిపక్ష నేతలపై, వారి రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలా వినియోగిస్తున్నదో మనం చూ స్తూనే ఉన్నాం. ఈ పరిస్థితుల్లో ఏదైనా ప్రతిపక్ష నేతపై కేసులు పెట్టడం, విచారణ పేరుతో అరెస్టు చేయడం, ముప్పై రోజులు కస్టడీలో ఉంచడం ప్రభుత్వ యంత్రాంగానికి పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పుడు ఆ రాజకీయ క్రీడలకు ఈ బిల్లు ఒక కొత్త చట్టపరమైన ఆయుధం అవుతుంది. విచారణ పేరుతో వారిని అరెస్టు చేసి, 30 రోజులు కస్టడీలో ఉంచితే చాలు..వారి సభ్యత్వం రద్దు చేయవచ్చు. దీంతో అసెంబ్లీలు, పార్లమెంటులో సంఖ్యాబలాలను తారుమారు చేయ వచ్చు. ముఖ్యంగా ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరం చేయవచ్చు. ఇలా ఈబిల్లు దుర్వినియోగానికే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి చట్టం వల్ల రెండు తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయి. మొదటిది, ప్రతిపక్ష నేతలపై ఉద్దేశపూర్వక కేసులు మరింత పెరుగుతాయి. విచారణ పేరుతో వారిని పదవీచ్యుతులను చేసి, అసెంబ్లీలు, పార్లమెంటులో ప్రతి పక్షాన్ని బలహీనపరిచే చర్యలు ఉధృతమవుతాయి. రెండు, ప్రజల ఓటుకు విలువ లేకుండా పోతుంది. ప్రజలు ఎన్ను కున్న ప్రతినిధులు ప్రజల ప్రమేయం లేకుండానే కేవలం 30 రోజుల కస్టడీ పేరుతో తొలగించబడతారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అన్యాయంగా కూలిపోతాయి. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే.. కేంద్రంలో అధి కారంలో ఉన్న పార్టీ రాష్ట్రాల్లో ప్రతిపక్షపార్టీల ప్రభుత్వాలపై ఈ చట్టాన్ని ఒక అస్త్రంగా ఉపయోగించే అవకాశముంది. ప్రజాస్వామ్యానికి ఇంతకు మించిన అవమానమే ముంటుంది. నిజంగా కేంద్రం లక్ష్యం అవినీతి నియంత్రణే అయితే, విచారణ వేగవంతం చేయడం, న్యాయవ్యవస్థకు స్వతంత్రత ఇవ్వడం, లోక్‌పాల్-లోకాయుక్తా వ్యవస్థలను బలోపేతం చేయడం, పారదర్శక న్యాయపద్ధతులను అమలు చేయడం వంటి మార్గాలు ఉన్నాయి. కానీ ఇవన్నీ పక్కన పెట్టి, కేవలం 30 రోజుల కస్టడీతో పదవీచ్యుతు లను చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం తప్ప మరొకటి కనిపించదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాల స్థిరత్వం. దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈబిల్లు ఆ మూలాధారాన్నే పెకలిస్తుంది. ప్రజల ఓటుతో ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రతినిధులను ఏజెన్సీల సహాయంతో తొలగించగలిగితే, ఇక ఆ ప్రజాస్వామ్యానికి అర్థమేమిటి? అందువల్ల ఈబిల్లును ప్రతి ప్రజాస్వామ్యవాది, న్యాయవాది, సమస్త పౌరసమాజం గట్టిగా ప్రతి ఘటిం చాలి. ఎన్నికైన ప్రతినిధులను తొలగించేది కేవలం ప్రజల తీర్పేగాని, ఏలినవారు ఏజెన్సీల ద్వారా ఆడే రాజకీయ క్రీడలు కాదని చాటిచెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే, ఈ బిల్లును తిప్పికొట్టడమే మార్గం.

## ఏసీబీకి చిక్కిన హైదరాబాద్ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేష్ మరియు ఆదిలాబాద్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రెడ్డి





గోదావరిఖని టౌన్ రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా లో రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ కార్యాలయంలో శుక్రవారం రోజున ఫిర్యాదారునికి అతని భార్య పేరు మీద ఒక గృహాన్ని తనకు బహుమతిగా (గిఫ్ట్ డీడ్) కింద ఫిర్యాదుదారు నుండి 5 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అధికారులకు పట్టుబడ్డ అదిలాబాదు సంయుక్త సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రెడ్డి. మరియు హైదరాబాద్ వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం లో 70000 లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రర్ రాజేష్, ఇక్కడే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో పదుల సంఖ్యలో బాధితులు తెలంగాణ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రాల్లో లంచాలకు అలవాటు పడి బాధితులను కార్యాలయాలలో డాక్యుమెంట్ రైటర్లు, సబ్ రిజిస్టార్లు కుమ్మక్కై బాధితుల దగ్గర డాక్యుమెంట్ కో రేటు కట్టి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెలకు ఒకసారి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో తనిఖీలు చేసి అవినీతికి పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడిన సబ్ రిజిస్టార్లను ఉద్యోగం సస్పెండ్ చేయాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతును ఆదుకునేది కాపాడుకునేది కాంగ్రెస్ పార్టీనే

### కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాయం అనిత



మంగపేట,మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్ ): రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయం చేసే దొరసాని ములుగు జిల్లా అందరూ ఇండ్లు కట్టుకున్న తర్వాతే నేను ఇల్లు కట్టుకుంటా అని చెప్పిన ముచ్చట్లు ఎటుపోయేవాజేడు లో నువ్వు మాత్రం ఇల్లు కట్టుకుంటున్నావు జ్యోతి పదవులు నువ్వు అనుభవించినప్పుడు ఎందరికి ఇండ్లు కట్టించి ఇచ్చినవు మీరు జడ్పీ చైర్మన్ గా వున్నప్పుడు ఎందరి కుటుంబాలకు మీ ప్రభుత్వం నుండి సాయం చేశారో నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలి. ఒక ఆదివాసీ బిడ్డ పై నువ్వు ఎన్ని కుట్రలు చేసిన వ్యర్థం దొర లక్ష్మన్ బాబు కాంగ్రెస్ పార్టీ నీ, మంత్రి సీతక్క విమర్శ చేసే అర్హత తమరిది కాదు జ్యోతి రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నీ బొంద పెట్టడం ఖాయం తేదీ : ఆగస్టు 23వ తారీకు నాడు అనగా శనివారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు,మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు శనివారం రోజున మంగపేట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమం చేయడం నిజంగా సిగ్గుచేటు అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాయం అనిత అని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుండి ములుగు నియోజకవర్గం లో ఆదివాసీ ఆడబిడ్డ జన శ్రామికురాలు మంత్రి సీతక్క చొరవ తో అభివృద్ధి లో ఎక్కడ కూడా తగ్గకుండా ప్రతి గ్రామం లో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి వెలుగులు చూసి ఓర్వలేక కేవలం ఓట్ల కోసం రాజకీయం చేసే దొరసాని జ్యోతి ప్రకృతి విపత్తు తో కురిసిన వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన రైతన్నలకు గాను 5 కోట్ల రూపాయలు మంజూరు చేశారు రాష్ట్ర ప్రభుత్వన్ని అప్పులపాలు చేసి పోయిన బి ఆర్ ఎస్ కనుక అడ్జెస్ట్ చేసి జిల్లా కలెక్టర్ కేటాయించి నష్ట పోయిన అందరికి మంత్రి సీతక్క అందజేస్తారు అని తెలుపుతూ పోయిన సార్వత్రిక ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం లో అందరికి ఇండ్లు కట్టించిన తర్వాత నే నేను ఇల్లు కట్టుకుంటా అని చెప్పిన దొరసాని జ్యోతి ఈనాడు వాజేడు లో ఇల్లు ఎట్లా కట్టుకుంటున్నావ్ జ్యోతి పదేండ్ల మీ దొర పాలనా లో కనీసం ఒక్కో సంవత్సరానికి 500 ఇండ్లు కూడా ఇవ్వని చరిత్ర మీది ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఒక్కో నియోజకవర్గం కు 3500 ఇండ్లు ఇచ్చి ములుగు నియోజకవర్గం లో 5000 వేల ఇండ్లు తెచ్చిన ఘనత మా నాయకురాలు సీతక్క ది పదేండ్ల లో లక్ష రూపాయలు కూడా ఎన్నడూ రుణమాఫీ చేయని చేతగాని పాలనా మీది రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి ఒక్కో క్వింటా కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న ప్రభుత్వం మాది,రైతు భరోసా క్రింద పెట్టుబడి సాయం ఇస్తూ, వేల రూపాయలు కరెంట్ ఛార్జి లతో పేద ప్రజలకు భారం అయినా పాలనా బి ఆర్ ఎస్ ది 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా అధికారం లోని వచ్చిన వెంటనే ఆడబిడ్డ లకు రాష్ట్ర నలుమూలల ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆడబిడ్డ లను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం తో ముందుకు సాగుతున్న పాలనా మాది ఆరోగ్య శ్రీ నీ 10 లక్షల రూపాయలకు పెంచి పేదలకు ఆసరా అవుతూ, ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు విద్య భరోసా ఇస్తూ పది సంవత్సరాలలో ఇవ్వని ఉద్యోగాలు ఈ సంవత్సర కాలంలో ఇచ్చి నిరుద్యోగ యువత కు అండగా వుంటూన్న ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అదేవిధంగా వర్షకాలం వస్తే భయం భయం గా ఉండే పరిస్థితి బి ఆర్ ఎస్ పాలనా లో ఉండేది ఇప్పుడు నిత్యం అధికారులను సమన్వయము చేస్తూ ఇలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటున్న మంత్రి సీతక్క చొరవ తో ప్రతి గ్రామ గ్రామాన, వాడ వాడన (నేగ్స్) ఎస్సి సబ్ ప్లాన్, ఎస్టీ సబ్ ప్లాన్,ఇటడా స్పెషల్ గ్రాంట్ ల ద్వారా రోడ్లు వేసిన ఘనత ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వనీదే, అదేవిధంగా ఆసియా ఖండం లోనే ప్రసిద్ధి గాంచిన రెండవ కుంభామేల మేడారం శ్రీ సమ్మక్క - సరళమ్మ ల జాతర కు శాశ్వతం ఉండెందుకు 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన సీతక్క గారు, మల్లంపల్లి మండలం కు ప్రతిపక్ష నాయకులు దివంగత నేత మాజీ జడ్పీ చైర్మన్ జగదీశన్న పేరు పెట్టించిన ప్రజా నాయకురాలు మా అక్క మెడికల్ కాలేజ్ కి స్థల సేకరణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరి, ములుగు జిల్లా కేంద్రం లో అత్యాధునికత తో బస్ స్టాండ్ నిర్మాణం, ఏటూరునాగారం కు బస్ డిపో, ఫైర్ స్టేషన్, ఇందిరమ్మ ఇండ్లు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ కి ప్రజల ఆదరణ పెరుగుతుంది అని అక్కసు తో ఇలా ఓట్ల కోసం రాజకీయం చేస్తున్నా బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలు గమనిస్తున్నారు అని రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నీ బొంద పెట్టడం ఖాయం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో.. మండల, గ్రామ మహిళా నాయకురాళ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10.05 లక్షల రూపాయల విలువైన ఫాగింగ్ మిషన్‌ను ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్, రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా 15 ఫైనాన్స్ నిధులతో కొనుగోలు చేసిన రూ. 10.05 లక్షల విలువైన ఫాగింగ్ మిషన్‌ను శనివారం రోజున అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, ఏసిపి మడత రమేష్ పాల్గొన్నారు. శానిటేషన్ మరియు దోమల నివారణ కోసం వినియోగించబడి, ప్రజారోగ్యం కోసం ఉపయోగపడే ఈ ఫాగింగ్ మిషన్, రామగుండం పట్టణంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించడం లో కీలకపాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మా ప్రథమ ప్రాధాన్యత సమయాను కూలంగా చేపట్టే ఆరోగ్య పరమైన చర్యలతో పాటు, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తే, దోమల సమస్యను తగ్గించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ ఇవ్వగల అధ్యక్షుడు సోషల్ మీడియా నాయకులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు.



## ఈ నెల 28 నుండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం.. మండల ఎంఈఓ శ్రీనివాస్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 23:- మెదక్ జిల్లా రామాయంపేట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రశాంతంగా జరిగే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు గత సమావేశంలో నిర్ణయించిన ప్రకారము ఈనెల 28,29,30 తేదీలలో మండల స్థాయిలో జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విజయవంతం చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సమక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 28,29,30 తేదీలలో రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అండర్ 14 అండర్ 17 ఈ క్రీడలు జరుగుతాయని ప్రభుత్వ ప్రైవేటు,ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు వారి వారి పాఠశాల నుంచి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుంచి విద్యార్థి విద్యార్థులను కబడ్డీ,కొక్కో,వాలీబాల్ క్రీడలను విద్యార్థులు పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ క్రీడలను మండలంలోని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సూచించారు. ఎస్ జి ఎఫ్ క్రీడలకు సంబంధించి మరిన్ని వివరాలు కోసం స్థానిక ఫిజికల్ డైరెక్టర్ నాగచందర్ ను ఈ 9440094808 సెల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాం : ఉప్పాల మురళి గౌడ్



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: దివ్యాంగుల కోసం అనేక త్యాగాలు చేసాం,దివ్యాంగుల పెన్షన్లు న్యాయమైన పద్ధతిలో లబ్ధిదారులకు అందే విధంగా చూడాలి ఉప్పాల మురళి గౌడ్:దివ్యాంగులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లు పూర్తిస్థాయిలో అందే విధంగా చూడాలని అన్నారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ, దివ్యాంగుల పెన్షన్ల కోసం అనేకమార్లు బీసీ సంఘం ఆధ్వర్యంలో కూడా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు భారీగా ప్రతి సంవత్సరం జరపడం జరిగింది, అటువంటి సందర్భాల్లో దివ్యాంగులకు పెన్షన్ 6000 కి పెంచాలని కోరడం కూడా జరిగింది, మేము కోరిన వెంటనే ప్రభుత్వం మారడం దివ్యాంగులకి పెన్షన్ పెంచడం జరిగింది. దానికి మేము చాలా అర్జించదగ్గ విషయమని ముఖ్యమంత్రికి పాలాభిషేకం కూడా చేయడం జరిగింది, అదేవిధంగా దయచేసి పెన్షన్ విషయంలో క్షుణ్ణంగా పరిశీలించి దివ్యాంగులకి న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల్లో నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా శాంతియుతంగా జరుపుకోవాలి

### రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 23 మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ ఆధ్వర్యంలో మత పెద్దలు రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ రామాయంపేట సర్కిల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను గణేష్ మండప కమిటీ నిర్వాహకులు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవడం కోసమే ఈ శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు డీజే సౌండ్ సిస్టమ్ వాడకాన్ని ఖచ్చితంగా నిషేధించాలన్నారు. మండపాల వద్ద సరైన విద్యుత్ వైరింగ్ ఉండేలా చూసుకోవాలని మరియు ప్రతి మండపం వద్ద ఇద్దరు వ్యక్తులు కాపలా ఉండాలన్నారు. ఈ గణేష్ పండగ వేడుకలు అంతటా శాంతియుతంగా మరియు క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను కాపాడుకొంటూ జరుపుకోవాలని వివరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి,ఎంపీడీఓ శాజీలోద్దిన్ విద్యుత్ ఏఈ తిరుపతి రెడ్డి ఇరిగేషన్ మున్సిపల్ మేనేజర్ హర్షవర్ధన్ మరియు రామాయంపేట ఎస్సై బాలరాజ్ శంకరంపేట ఆర్,నిజాంపేట ఎస్సైలు,ఏఎస్సై నార్సింగి ఏఎస్సై చేగుంట, సంబంధిత మండలాల శాంతి కమిటీ సభ్యులు మత పెద్దలు రాజకీయ నాయకులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మక్కల సత్యనారాయణ బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 23: శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం అమావాస్య సందర్భంగా బోయిన్ పల్లి రిటైర్ కూరగాయల మార్కెట్ లోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఉదయం హెూమం, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశామని, బోయిన్ పల్లి మక్కల సత్యనారాయణ తెలిపారు. గత ఏళ్లుగా ప్రతి అమావాస్యకు ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్ ): మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతి కోరుకుంటూ పామూరు ప్రధాన వీధుల్లో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రపంచ శాంతి పర్యావరణ పరిరక్షణ మానవత విలువలు మొక్కలు పెంచడం

ప్లాస్టిక్ నిషేధం ఆరోగ్య సంరక్షణ మొదలైన విషయాలు గురించి నినాదాలతో ప్రజలను చైతన్యం చేయుటకు ర్యాలీ జరిగింది చివరగా మమ్మీ డాడీ సెంటర్ లో మానవ హారంగా ఏర్పడి మానవత ఆశయాలను గురించి సంస్థ చైర్మన్ శ్రీ కల్లూరి రామిరెడ్డి గారు వివరించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీ వెండిదండి వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శిశ్రీ తుదేడ్డి వెంకటేశ్వర రావు ట్రెజరర్ శ్రీ మితికల నారాయణ,తిరుపతి రెడ్డి, ముసలయ్య, మాల్యాది, వేంకటాద్రి,తోటరమేష్, రంగారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి,కాకు నాగేశ్వరరావు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, కారంశెట్టి వెంకటేశ్వర్లు,సత్యం, బాషా మొహిద్దీన్,గౌస్ బాషా,నరసింహం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విల్లా మేరీ 35వ ఫౌండేషన్ డే వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 23: విల్లా మేరీ కళాశాల 35వ ఫౌండేషన్ డే వేడుకలు బాలం రాయి క్లాసిక్ గార్డెన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఫెలో మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అదేవిధంగా మిస్ ఫ్రెషర్ విజేతగా లవిష్క, రన్నర్ప్ గా శ్రీనిధి నిలిచారు. విజేతలుగా, పోటీదారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ రైల్వేస్టేషన్ లో తనిఖీలు నిర్వహించిన డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 23:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్ స్టేషన్ మరియు అక్కన్నపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో మార్కోటిక్ డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్,రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మరియు ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పదమైన వస్తువులు ఎక్కడ కూడా లభించలేదన్నారు. ఈ ఆకస్మిక తనిఖీల ముఖ్య ఉద్దేశం ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడంతో పాటు రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరపడం కోసమే ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ రామాయంపేట పోలీసులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్ట్ 23: ఆర్టీసీ క్రాస్ రోడ్స్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో తమ అభిమాన నటుడు మీద అనుచిత వాక్యాలు చేసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మీద గాంధీనగర్ పోలీస్ స్టేషన్ చిక్కడపల్లి లో కేసు నమోదు చేయాలి అని కంప్లైంట్ చేశారు. ఈ ఘటన పై గాంధీనగర్ పోలీస్ సిబ్బంది ఎస్.ఐ హరీష్ కి కంప్లైంట్ పత్రాన్ని అందజేసి వెంటనే స్పందించి కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యులు మాట్లాడుతూ... తమ అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్ పై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని అలాగే ఫాన్స్ ముందు బహిరంగంగా తమ అభిమాన హీరో కి క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు...ఒక ఎమ్మెల్యే హెూదా లో ఉండి ఇలా మాట్లాడం చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు చందు యాదవ్, కే.విజయ్, టీంకు, రాము, కమల్, మారుతి, సాయి, కృష్ణ, అరవింద్, హర్ష, నాగరాజు ఉన్నారు.

## పొలాల అమ్మవాస్య విశిష్టమైంది : జంపన ప్రతాప్



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 23: శ్రావణమాసం నెలలో వచ్చే పొలాల అమావాస్య ఎంతో విశిష్టమైందని భక్తిశ్రద్దలతో అమ్మవారిని పూజిస్తే కరుణ కటాక్షాలు కురిపిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. శనివారం న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్లపోచమ్మ, జయనగర్ చౌరస్తా లోని నల్లపోచమ్మ. చిన్నతోకట్టా లోని కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పొలాల అమావాస్య రోజు అమ్మవారిని కొలిస్తే తమ పిల్లలకు అ పమృత్యువు కలుగుతుందని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమం లో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్. హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాటీయా. మారుతీ గౌడ్, అజిత్, ప్రేమ్ ముదిరాజ్, పుట్టినర్సింహా. రామారావు. నరేందర్. రాము గౌడ్ ,శశిధర్ గౌడ్, క్రాంతి. విట్టల్ రావు ,విజయలక్ష్మి. సాయి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ లో సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 23:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా పాపయ్య గారి సంజీవరెడ్డి కి 28000/- వేల రూపాయల చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇందుకు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు కు,సీఎం రేవంత్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బడుగు బలహీనులకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం ఎంతో సంతోషమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడి సిద్ధిరాములుగ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్ పిఎస్ఎస్ డైరెక్టర్ నందు మైపాల్ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

### జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఊటుకూరి రంజిత్ పిలుపు



కొణిజర్ల, ఆగస్టు 23,రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని పెద్దగోపతి, అనంతారం, బొట్లకుంట, గ్రామాలలో శానిటేషన్ పనులను కొణిజర్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ రవీంద్ర గారి సహకారంతో గ్రామాలలో శానిటేషన్ పనులను పారిశుద్ధ కార్మికులతో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా గ్రామాలలో ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు సూచించినటువంటి సూచనలను తప్పకుండా పాటించాలన్నారు మా సమస్యను పరిష్కరించిన గ్రామ సెక్రెటరీకి మరియు శానిటైజేషన్ పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కొనిజర్ల మండల కేంద్రంలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ మంజుల



కొనిజర్ల, ఆగస్టు23, రిపోర్టర్ నవీన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని చిన్నగోపతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బానోతు మంజుల మదన్ లాల్ పర్యటించారు చిన్నగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల నాగేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించారు ఇటీవలే వారి కుమారుడు పగడాల మనోజ్ కుమార్ అకారణంగా మృతి చెందిన వార్త తెలుసుకొని మనోజ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు వారు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొడపనేని రామారావు, కిలరు కిరణ్, పాముల వెంకటేశ్వర్లు, మిటు, గ్రామ శాఖ నాయుకులు పొట్లపల్లి జీడయ్య, బూర ప్రసాదరావు, కోయిన్ని గోపాలరావు, కోయిన్ని నాగేశ్వరరావు, బందారు రాంబాబు, పగడాల మదు, కొయిన్ని శంకర్, కటుకూరి కిషోర్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు దక్కిన జాతీయ పురస్కారం



సంగెం, (శుభోదయం న్యూస్): మండలంలోని మొంద్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న విద్యాలయం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు దక్కిందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చల్ల. నాగార్జున రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని నియో కన్వెన్షన్ హాల్లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్, ఉత్తమ కరస్పాండెంట్ల అవార్డుల ప్రధాన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు మధుసూదన్ హాజరై మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన కరస్పాండెంట్లకు, ప్రిన్సిపాల్లకు జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. నిత్యం విద్యార్థినీ విద్యార్థులతో మమేకమై విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న విద్యావంతులను గుర్తించి సన్మానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ కరస్పాండెంట్లుగా కంది గోపాల్ రెడ్డి సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్, శ్రీరత్న విద్యాలయం కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మొండ్రాయి,కాకతీయ బ్రిలియం స్టార్ కరస్పాండెంట్ కమలాకర్ రావు, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి, స్నేహ ప్రగతి రెస్పాండెంట్ అశోక్ కుమార్,విశ్వజనిత్ కరస్పాండెంట్ హరికుమార్, శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్ గడ్డం వెంకటేశ్వర్లు విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ గిరిధర్, వికాస్ యుపిఎస్ కాపుల కనపర్తి కరస్పాండెంట్ కుమార్ ఉత్తమ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అవార్డులు దక్కాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మా ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ,అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 25 న ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో జరిగే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆగస్టు 25 న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులకు కలిసి కరపత్రం ఆవిష్కరించారు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినహామీ అమలు చేయాలని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే బీసీలు ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నారా ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓర్వలేరా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది.బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్ లో వున్నాయి.మూడు నెలలుగడిచిపోయింది,ఆ బిల్లులను తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు,గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది.ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు పోవడం జరిగింది.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25 వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం,శ్రీరామ్, వైష్ణవ్,భాస్కర్,శిరీష, ఉమా,మహాలక్ష్మి, రమణ,రమాదేవి, ఉష,శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం ఆగస్టు 20 నుండి 31 వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము తెలంగాణ తొలి దశ మలిదశఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ ఎంపీ ని ఈ ప్రభుత్వము ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారులు అంతాన్ని ప్రవేశపెట్టి 250 గజాల ఇంటి స్థలాన్ని నెలకు 25 వేల పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చినారు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పోస్ట్ కార్డుల ద్వారా రాహుల్ గాంధీకి రాష్ట్రంలోని నలుమూలల నుండి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మాజీ ఎంపీ సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డిశుక్రవారం రాత్రి 10 గంటలకుమరణించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సంతాప సభకు మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండి విద్యార్థి,యువజన ఉద్యమాలలో తనదైన శైలి వేశారు, కమ్యూనిస్టు రాజకీయాల్లో అలవర్చుకొని జాతీయ స్థాయి వరకు ఎదిగారని వారు అన్నారు. 1998,2004 వరకు రెండు పర్యాయాలు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు ఎంపీగా ఉన్నప్పుడు అనేక చట్టాలు అమలు జరిగాయని,ప్రధానంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం అమలు చేశారని అన్నారు ఈ చట్టాల ద్వారా అట్టడుగు ప్రజలకు ఎంతో ఉపాధి చూపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి,బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు శీలం స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనువాస్, సిపిఐ మండల సమితి నాయకులు బాలగోని సత్యనారాయణ, బొడిగ సుదర్శన్, పులిపలుపుల మల్లేశం,సుద్దాల సాయికుమార్,కట్ల యాదగిరి,అంబటి అంజయ్య,పారుపల్లి నరసింహ,ఎడవెల్లి వేమన్న,సిపిఎం నాయకులు గర్దాస్, నరసింహ వేముల సురేందర్,శీలం ఇంద్ర, బత్తినిరవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

### రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, రైల్వే పాస్ లలో రాయితీని కొనసాగించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం,గౌరవ సలహాదారులు భైరబోయిన రమేష్,బురుగు వెంకటేశం,లవణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశవ్, కోశాధికారి శివరాత్రి రమేష్, ఉపాధ్యక్షులు ఎండి నజీమ్,నోముల శంకర్,సహాయ కార్యదర్శులు కేవీ సుధాకర్ రాజు,దేవి రెడ్డి సత్తిరెడ్డి,ఆర్గనైజర్ కైరం కొండ సంతోష్, కార్యవర్గ సభ్యులు ఎం.డి.ఇర్ఫాన్, వీరమల్ల రమేష్,తలారి గణేష్ జంగిలి కోటి లింగం,తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండలం రేపాక గ్రామంలో బావిలో పడి వ్యక్తి మృతి



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన లక్ష్మీరాజ్యం (వయసు: 50) సంవత్సరాలు, వృత్తి: కూలి, కులం: పద్మశాలి 22-08-2025 రోజున ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి నుండి పొలానికి వెళ్తాను అని చెప్పి బయలుదేరారు. అయితే రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు వెతకడం ప్రారంభించారు. ఈ రోజు ఉదయం గ్రామానికి చెందిన వెంగల నరసయ్య, నిన్న సాయంత్రం లక్ష్మీరాజ్యం నన్ను కలిశారు, ఆయన 'మంచినీళ్లు తాగడానికి వెళ్తున్నాను అని చెప్పారు అని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. తదనంతరం గ్రామంలోని బావుల వద్ద వెతికినప్పుడు, కూనూరు చక్రపాణి వ్యవసాయ బావి వద్ద లక్ష్మీరాజ్యం చెప్పులు తేలియాడుతూ కనిపించాయి. అనుమానం రావడంతో బావిలోకి దిగి వెతకగా, ఆయన నీటిలో మునిగి మృతదేహంగా బయటపడినారు. మృతుడు తన పొలం దగ్గరికి పనికి వెళ్లి, మంచినీళు తాగడానికి చక్రపాణి వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయినట్లు, మృతుడి భార్య కుంట్ల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కె. రాజేష్ కేసు నమోదు చేశారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి నాగమాధురి




పాపన్నపేట, ఆగస్టు 23 (శుభోదయం న్యూస్): రైతులు తమ పంటల్లో నానో యూరియాను వాడటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండలంలోని అన్నారం గ్రామంలో బండారు ప్రభాకర్ పొలంలో వరి పంటపై నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి నాగమాధురి మాట్లాడుతూ, నానో యూరియా ఒక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ద్రవరూప ఎరువు అని చెప్పారు. సాంప్రదాయ గుళికల రూపంలో ఉన్న యూరియాతో పోలిస్తే, నానో యూరియా ధర తక్కువగా ఉండటమే కాకుండా, పనితీరు కూడా చాలా రెట్లు ఎక్కువ ఉంటుందని ఆయన వివరించారు. నానో యూరియాతో కలిగే ప్రయోజనాలు: తక్కువ ఖర్చు, అధిక దిగుబడి: నానో యూరియా ధర కేవలం రూ. 225 మాత్రమే. ఒక ఎకరానికి 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుంది, ఇది ఒక బస్తా సాంప్రదాయ యూరియాకు సమానం. దీనితో రైతులకు ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఎక్కువ సామర్థ్యం: సాంప్రదాయ యూరియాను వెదజల్లినప్పుడు, అది నీటిలో కరిగి, గాలిలో ఆవిరి రూపంలో వృథా అవుతుంది. దీనివల్ల మొక్కలకు కేవలం 30-40 శాతం ఎరువు మాత్రమే అందుతుంది. అయితే, నానో యూరియాను పిచికారీ చేయడం వల్ల, అది నేరుగా పత్రరంధ్రాల ద్వారా మొక్కలోకి వెళ్లి 90 శాతం వరకు సమర్థవంతంగా పనిచేస్తుంది. పర్యావరణానికి మేలు: సాంప్రదాయ యూరియా మోతాదుకు మించి వాడటం వల్ల భూమి కాలుష్యం అవుతుంది. నానో యూరియా వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది. సులభంగా వాడటం: 500 మిల్లీలీటర్ల నానో యూరియా ప్లాస్టిక్ బాటిల్‌ను పొలానికి సులభంగా తీసుకెళ్లవచ్చు. దీనిని ఇతర పురుగు మందులతో కలిపి కూడా పిచికారీ చేయవచ్చు. రైతులు తమ పంట కాలంలో తప్పనిసరిగా నానో యూరియాను వాడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జనార్ధన, రజిత ఇతర రైతులు గఫర్,శంకర్, ఇమ్మానుయేల్,సంతోష్, యాదగిరి, రాజు, ఇస్మాయిల్,మల్లేశం, పాల్గొన్నారు.

## వరదలకు దెబ్బతిన్న ఏడుపాయల ఆలయ నిర్మాణాలు

### 7 నుంచి 8 లక్షల రూపాయల నష్టం



పాపన్నపేట, ఆగస్టు 23 (శుభోదయం న్యూస్): మంజీరా నది ఉధృతికి ఏడుపాయల ఆలయానికి సుమారుగా 7 నుంచి 8 లక్షల రూపాయల నష్టం జరిగిందని ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వరద ఉధృతికి గుడి ముందు ఉన్న క్యూలైన్లు, రెయిలింగ్, మండపంపై ఉన్న రేకులు ధ్వంసం అయ్యాయి . మహిళ భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వేసిన షెడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. ఆలయ మండపం మొత్తం గుర్రపు డెక్క, మట్టితో పేరుకుపోయింది. పారిశుద్ధ్య కార్మికులతో ప్రధాన ఆలయాన్ని ఆలయ సిబ్బంది శుభ్రం చేయిస్తున్నారు.

## రైతులకు అండగా ఉంటాము

### ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట,మండల రిపోర్టర్ తులసి (శుభోదయం న్యూస్ ):వడగళ్ళ వానతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి ఇటీవలే కురిసిన వడగళ్ళ భారీ వర్షానికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలి శనివారం రోజున మంగపేట మండలం మల్లూరు మెయిన్ రోడ్డు దగ్గర రైతులకు అండగా ధర్నా కార్యక్రమం శనివారం రోజు జరిగిన రైతుల పక్షణ ధర్నా కార్యక్రమంలో ఇరువురు మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షలకు నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది, టబి ఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజుల తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ కే దక్కుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హరిగోశ పెడుతుందని అన్నారు,రైతులకు 24గంటల కరెంట్ అందించాలి,రైతులు రాత్రిపూట పొలాల్లో పడుకునే దుస్థితి నుండి కాపాడాలి, రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా చూడాలి యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కానడడం లేదా అని అన్నారు, ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్,గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందానాయక్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ ,తుమ్మ మల్లారెడ్డి, ,భూక్యా జంపన్న,యడ్లపల్లి నర్సింహా రావు, చిట్టీమల్ల సమ్మయ్య, కుర్బన్, చిలకమర్రి రాజేందర్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, పిఎసిఎస్ చైర్మన్ కునుర్ అశోక్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పార్టీ నాయకులు బుట్టో, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ ,మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళలు,సోషల్ మీడియా వారియర్స్, యూత్ నాయకులు, రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతన్నను రాజును చెయ్యాలనే సంఖల్పం కాంగ్రెస్ సర్కార్ది

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయరామ్ రెడ్డి



మంగపేట, మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్ ): బిఆర్ఎస్ పార్టీ మల్లూరు కేంద్రంగా రైతు లకు నష్ట పరిహారం ఇవ్వాలని నిర్వహిం చిన ధర్నాకి అర్థం ఏంటో తెలియని నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయరాం రెడ్డి ఇద్దేవా చేశారు. శనివారం మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల అత్య వసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతు ఎరువుల సర ఫరా ఎగుమతి దిగు మతులు రాష్ట్ర ప్రభు త్వంచే కాకుండా కేం ద్ర ప్రభుత్వం చేస్తుందని తెలుసుకోవాలి అదేవిధంగా తెలం గాణ రాష్ట్రనికి కచ్చి తంగా ఎరువుల సర ఫరా సకాలంలో చె య్యాలి అని పార్ల మెంట్ ఆవరణలో అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో పాటుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మం ది ఎంపీలు నిరసన చేశారు. మీకు లాగా కేవలం ఓట్ల కోసం రాజకీయం చేస్తూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్న దంతో చిల్లర రాజకీయం చేయడం మా నుకోవాలని అదేవిధంగా ధాలువ సీజన్ లో ప్రకృతి విపత్తుతో వచ్చిన భారీ వర్షాల కారణంగా పంట నేలపాలు అవ్వడం తో ఆనాడు వ్యవ సాయ శాఖ అధికారు లు పంట నష్టం వేసి ప్రభుత్వనికి నివేదిక పంపగా 5 కోట్ల రూ పాయలు మంజురు కాగా కలెక్టర్ ఫండ్ కేటాయించిన వెంట నే లబ్ధిదారులకు మంత్రి సీతక్కచే ఇవ్వడం జరుగుతుందని రైత న్నను రాజుగా తీర్చి దిద్దింది మీ దొరల ప్రభుత్వం కాదు ము మ్మాటికీ కాంగ్రెస్ స ర్కార్ అని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర రెడ్డి సీఎంగా వున్న ప్పుడు లక్ష రూపా యలు రుణమాఫీ చేసింది ఈనాడు రేవంతన్న ముఖ్య మంత్రిగా రెండు లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్ అదేవిధంగా మీ దొర కెసిఆర్ తె లంగాణ రాష్ట్ర%శీ% వరి వేస్తే ఉరే అని చెప్పిఓ ది మీ పాలనాలో ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు ఒక్కో క్వింటా కు 500/- రూపాయలు బోనస్ ఇస్తూ సకాలంలో రైతు భరోసా ను ఇచ్చి పెట్టుబడి సాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు చేశారు. రాను న్న స్థానిక సంస్థ ఎ న్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా వున్నార తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్య దర్శి తుడి భగవాన్ రెడ్డి,ఎస్టీ సెల్ మం డల అధ్యక్షులు చాద మల్లయ్య,మైనార్టీ సెల్ మండల అధ్య క్షులు టీవీ హీదాయ తుల్లా,మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్స య్య గౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, సీనియర్ నాయ కులు చందర్లపాటి శ్రీనివాస్,బట్ట రా మారావు,పూనెం ప్రశాంత్,మాటూరి నర్సింహారావ్,అహ్మ ద్ పాషా,పాల్గొ న్నారు.

## గుంటూరు పల్లి ప్రజెంటేషన్ పాఠశాలలో ఉచిత కంటి శిబిరం



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 23: చేర్యాల మండలం గుంటూరు పల్లి ప్రజెంటేషన్ హైస్కూల్లో ఎల్.వి.ప్రసాద్ నేత్రవైద్య శిబిరం ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ... పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ,అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎల్ వి ప్రసాద్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహా ధర్నాకు బయలుదేరిన నాగ రమేష్ సైన్యం



మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మంగపేట మండలం లో మల్లూరు గ్రామంలో శనివారం రోజునా రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగగా ఈ ధర్నా కార్యక్రమనికి బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగరమేష్ ఆధ్వర్యంలో రైతు మహాధరణకు 100 మందికి పైగా యువనాయకులు బయలుదేరి ధర్నా కార్యక్రమంలో నాగరమేష్ తో పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే రాజ్ ఠాకూర్ లక్ష్యం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు గోదావరిఖని డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, వివిధ నాయకులతో సాహచర్యంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల నాణ్యతపై మేము నిశితంగా దృష్టి సారిస్తున్నాం. గోదావరి ఖని మార్కెట్ ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడం మా లక్ష్యం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తమ సహకారం అందించారు.